Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మహ్మద్ షఫీ అహ్మద్




అమరవీరులకు నివాళులు

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

మంగళవారం 22 అక్టోబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 127 పేజీలు 08 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# నేనున్నాను..!

- అతిసార బాధిత కుటుంబాల్లో పవన్ కళ్యాణ్ భరోసా
- క్షేత్రస్థాయిలో చంపావతి నదీ కాలుష్య పరిస్థితి స్వయంగా పరిశీలన
- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి పరామర్శ
- జిల్లా అధికారులతో తాగునీటి సరఫరా మెరుగుదలపై విస్తృతంగా సమీక్ష



**అమరావతి-సూర్య వాస్తవం**

తాగునీటి సరఫరాలో జరిగిన కొన్ని లోపాల కారణంగా అతిసారం బారిన పడి ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేనున్నాననే భరోసా నింపారు. విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో ఇటీవల అతిసారం ప్రబలి పలువురు మృతి చెందారు. మరికొందరు ఆస్పత్రి పాలయ్యారు. ప్రభుత్వం తరఫున పవన్ కళ్యాణ్ సోమవారం గుర్ల ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. అధికారులతో సమీక్ష చేసి అతిసారానికి గల కారణాలు తెలుసుకున్నారు. విజయనగరం కలెక్టరేట్లో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. బాధితులతో మాట్లాడటమే కాదు... క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరా జరుగుతున్న తీరును ఆయన క్షుణ్ణంగా తెలుసుకునే ప్రయత్నం చేశారు. మృతుల కుటుంబాలతో మాట్లాడి వారికి తగిన భరోసా కల్పించారు. ప్రభుత్వం పరిహారం అందించే లోగా తన సొంత డబ్బు నుంచి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.లక్ష సాయం ప్రకటించి మరోసారి తన ఉదారతను చాటారు.

**నీటి పరీక్షలు చేయించి.. కాలుష్యాన్ని పసిగట్టి...**

విశాఖపట్నం విమానాశ్రయం నుంచి నేరుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గుర్ల పర్యటనకు వెళ్లారు. దారి వెంబడి పార్టీ శ్రేణులు ఆయనకు స్వాగతం పలికారు. కారు అద్దం నుంచే వారికి అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. మొదటిగా నెల్లిమర్ల ఆర్ఎస్ రైల్వే స్టేషన్ సమీపంలో చంపావతి నది పై ఉన్న ఎస్ఎన్ రక్షిత మంచి నీటి పథకం పంపింగ్ హౌస్ ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిశీలించారు. అక్కడ నీటి శుద్ధి కోసం ఉపయోగిస్తున్న ఫిల్టర్ బెడ్లను స్వయంగా పరిశీలించారు. అక్కడే ఉన్న అధికారులతో నీటి నాణ్యత ఎలా ఉందనేది శాస్త్రీయంగా పరీక్షలు జరిపించి మరీ పరిశీంచారు. నీటిలో ఉండాల్సిన కారకాలు ఎంత మోతాదులో ఉన్నది అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి శుద్ధి ప్రక్రియ, రక్షిత మంచినీరు సమీప గ్రామాలకు అందుతున్న తీరును అధికారులు పవన్ కళ్యాణ్‌కి వివరించారు. నీటి కాలుష్యం ఎక్కడ, ఎలా అవుతుందన్న దానిపై ఆరా తీశారు. తాగు నీటి సరఫరా విషయంలో జాగ్రత్తలు పాటించాలని రక్షిత మంచినీటి సరఫరా శాఖ అధికారులకు, జల వనరుల శాఖ అధికారులకు పవన్ కళ్యాణ్ సూచించారు. పాత కాలంనాటి ఫిల్టర్ బెడ్లు, మంచినీటి సరఫరా

## వయనాడ్ స్థానానికి
# ప్రియాంక నామినేషన్



**న్యూఢిల్లీ -సూర్య వాస్తవం**

కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం నామినేషన్ వేయనున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పాల్గొననున్నారు. కాల్పెట్టా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు రిటర్నింగ్ అధికారికి ప్రియాంక నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తారు. దానికి ముందు ప్రియాంక గాంధీ, రాహుల్‌గాంధీ కాల్పెట్ల కొత్త బస్టాండ్ నుండి ఉదయం 11 గంటలకు రోడ్ షో నిర్వహించనున్నారు. కాగా, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రారుబరేలి, వయనాడ్ స్థానాల్లో పోటీ చేశారు. ఆయన రెండు స్థానాల్లోనూ భారీ మెజార్టీతో గెలిచారు. అయితే ఒక స్థానానికే ప్రాతినిధ్యం వహించాల్సి రావడంతో.. రారుబరేలి వైపే రాహుల్ మొగ్గ చూపారు. దీంతో వయనాడ్ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. దేశవ్యాప్తంగా 47 అసెంబ్లీ స్థానాలకు, అలాగే వయనాడ్ పార్లమెంట్ స్థానానికి నవంబర్ 13న ఎన్నికలు జరగనున్నాయి.

## వ్యక్తిగతంగా
# రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నా

**- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**



**విజయనగరం-సూర్య వాస్తవం**

వ్యక్తిగతంగా తన తరఫున మృతుల కుటుంబాలకు రూ.లక్ష చొప్పున ఇస్తానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటిం చారు. కొద్దిరోజులుగా డయేరియా విజృంభిస్తున్న విజయనగరం జిల్లాలోని గుర్లలో పవన్ సోమవారం పర్యటించారు. నెల్లిమర్ల మండలం ఎస్.ఎస్. ఆర్.పేట వద్ద గుర్ల తాగునీటి పథకాన్ని పరిశీలించారు. అనంతరం గుర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయేరియా బాధితులను పరామర్శించారు. గుర్లలో గ్రామస్థులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. గ్రామస్తులంతా తమ సమస్యలను డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం విజయనగరం జిల్లా కలెక్టరేట్‌లో పవన్ సమీక్షను నిర్వహించారు. అతిసారం వ్యాప్తి, కారణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ తాగునీరు కలుషితమై డయేరియా తలెత్తిందన్నారు. నీరు కలుషితమై 10 మంది మృతి

- మిగతా 2లో..

# శాంతి భద్రతలకే తొలి ప్రాధాన్యత

**- పోలీస్ సంక్షేమానికి ఏడాదికి రూ.20కోట్లు - ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**



**అమరావతి-సూర్య వాస్తవం**

రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటమే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు అన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో సోమవారం పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అమర వీరులకు ముఖ్యమంత్రి తొలుత నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పోలీసుల సంక్షేమం అనేది తమ ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ఇకపై ప్రతి ఏడాది పోలీస్ సంక్షేమానికి రూ.20కోట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. తమ నాలుగు నెలల పాలనలోనే పోలీస్ శాఖకు రూ.100కోట్లు ఇచ్చామని, రానున్న రోజుల్లో 6100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేస్తామని సిఎం వెల్లడించారు. పోలీస్ వ్యవస్థను పటిష్ట యంత్రాంగంగా తయారు చేస్తామని, దీనికోసం ఆధునిక సాంకేతికతను అందించేందుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. రాష్ట్రంలో జీరో క్రైమ్ ఉండాలని, ఎవరైనా నేరాలు చేయాలంటే భయపడే పరిస్థితి రావాలని అన్నారు. పోలీస్ శాఖకు రాజకీయాల ముసుగును తొలగిస్తామని అన్నారు. విధి నిర్వహణలో సీనియర్ పోలీస్ అధికారులు సైతం ప్రాణ త్యాగం చేశారని చెబుతూ ఐపిఎస్ అధికారులు కెఎస్ వ్యాస్, పరదేశినాయుడు, ఉమేష్‌చంద్రలను ముఖ్య మంత్రి గుర్తుచేసుకున్నారు. హిందూపురం, బాపట్ల, బద్వేల్ ఘటనల్లో త్వరిత గతిన నేరస్తులను శిక్షించేందుకు వీలుగా ఈ మూడు సంఘటనలను ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం హయాంలో కక్ష సాధింపులు, రాజకీయ వేధింపులకు పోలీస్ వ్యవస్థను ఉపయోగించుకు న్నారని, అలాంటి పనులకు ఐపిఎస్ వ్యవస్థను ఉపయోగిం చారని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో అప్పటి సిఎం రూ.12కోట్లతో తన ఇంటికి కంచె వేసుకున్నారని చెప్పారు పోలీస్‌శాఖ లోనే రూ.763 కోట్లు బిల్లులు పెండింగ్‌లో పెట్టి వెళ్లిపోయిందని సిఎం తెలిపారు. రాష్ట్ర హోమ్‌శాఖమంత్రి అనిత మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల ఫలితమే సమాజానికి స్వేచ్ఛ అని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకుని సైబర్ నేరాలను నియంత్రించడం జరుగుతుందన్నారు. ఈ సభలో డిజిపి ద్వారకా తిరుమల రావు ప్రసంగించారు.

# ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

**- ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల**



**అమరావతి-సూర్య వాస్తవం**

కళాశాల విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకాన్ని నాడు వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, నేడు టిడిపి కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. నిధుల విడుదలలో పెండింగ్‌కు ఎవరు కారణమైనా, అవి విడుదల చేయాల్సిన బాధ్యత ఇప్పుడు మీపై ఉన్నందున, వెంటనే నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును డిమాండ్ చేశారు. ఈ పథకం అమలులో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని 'ఎక్స్'లో సోమవారం పోస్టు చేశారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం పేద బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపి ఎంతో మందిని ఉన్నత విద్యావంతులుగా చేసిందన్నారు. జగన్ హయాంలో ఈ పథకానికి రూ.3,500 కోట్లు పెండింగ్ పెట్టడం సిగ్గు చేటన్నారు. బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడారని తెలిపారు. దాచుకుని దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల సంక్షేమంపై పెట్టలేదన్నారు.

సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# 20 లక్షల ఉద్యోగాల కల్పనలో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలదే కీలకపాత్ర

- తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్ గా తీర్చిదిద్దుతాం
- ఐసిఈఎ సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో కేవలం ఇతర రాష్ట్రాలతో మాత్రమే కాకుండా, ఇతర దేశాలతో కూడా తాము పోటీపడుతున్నట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇండియన్ సెల్యులర్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేష్ సోమవారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ఐసిఈఎ చైర్మన్ పంకజ్ మహీంద్ర అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ ను ఎలక్ట్రానిక్స్ హబ్ గా మార్చడానికి చేపడుతున్న చర్యలు, రాష్ట్రంలో నెలకొన్న అనుకూలతలపై పరిశ్రమ

- మిగతా 2లో..

### వ్యక్తిగతంగా

# రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నా

(మొదటి పేజీ తరువాయి)
చెందారు అని తెలిపారు. గత ప్రభుత్వ తప్పిదాలు తమకు వారసత్వంగా వచ్చాయని మండిపడ్డారు. రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ కట్టారనీ, గత ఐదేళ్లుగా పంచాయతీ నిధులను.. సద్వినియోగం చేసి ఉంటే ఈ సమస్య తలెత్తేది కాదు అని చెప్పారు. ఈ ఘటనపై సీనియర్ ఐఏఎస్ అధికారి విజయానంద్‌తో విచారణ జరిపి నివేదిక వచ్చాక మృతుల కుటుంబాలకు న్యాయం చేస్తాం అని పవన్ హామీ ఇచ్చారు. వ్యక్తిగతంగా తాను రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నానని పవన్ ప్రకటించారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా?

- నిత్యం ఏదో ఒక ప్రాంతంలో అత్యాచార ఘటనలు
- రెడ్‌బుక్ రాజ్యాంగంతో అదుపుతప్పిన లా అండ్ ఆర్డర్
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం



**అనంతపురం బ్యూరో (సూర్య వాస్తవం):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యం ఏదో ఒక ప్రాంతంలో అత్యాచార ఘటనలు జరుగుతున్నాయని, అసలు ఏపీలో శాంతిభద్రతలు ఉన్నాయా? అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. సోమవారం తన స్వగృహంలో ఆయన మీడియాతో మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో సీఎం చంద్రబాబు పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. నాలుగు నెలల వ్యవధిలో ఏకంగా 74 మంది చిన్నారులు, మహిళలపై అత్యాచార ఘటనలు జరిగాయంటే అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? లేదా? అని ప్రశ్నించారు. సాక్షాత్తూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో ఓ బాలికపై అత్యాచార ఘటన జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. వైసీపీ హయాంలో మహిళలకు రక్షణగా దిశ యాప్ తీసుకొచ్చామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర హోంమంత్రిగా ఉన్న వ్యక్తి ఓ మహిళ అని, ఎటుచూసినా మహిళలు, చిన్నారులపై అత్యాచార ఘటనలు జరుగుతుంటే ఆమె ఏం చేస్తున్నారని అన్నారు. నాలుగు నెలలుగా వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వేధించడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. అంబేడ్కర్ రాజ్యాంగానికి బదులు రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతుండడం వల్లే రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందన్నారు. పోలీస్ వ్యవస్థను కూడా నిర్వీర్యం చేస్తున్నారని, ప్రతిపక్షాలను అణగదొక్కడానికి మాత్రమే పోలీసులు పని చేస్తున్నారని విమర్శించారు. హిందూపురంలో దసరా పండుగకు ముందు రోజు అత్తాకోడళ్లపై అత్యాచారం చేశారని, బద్వేలులో ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ పోసి నిప్పంటించారని అన్నారు. నంద్యాల జిల్లా మచ్చుమర్రిలో అదృశ్యమైన బాలిక మృతదేహం ఇప్పటికీ దొరకలేదని గుర్తు చేశారు. ఆడపిల్లల మాన, ప్రాణాల రక్షణలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు శిక్షణ




**చిత్తూరు, సూర్యా వాస్తవం:** చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్ మోతెలుగుదేశం పార్టీ కార్యాలయం నందుహన్ అధ్యక్షతన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఈరోజు 10 గంటలకు అక్టోబర్ 26 వ తేదీ నుండి ప్రారంభం కానున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సంబంధించి శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల సంక్షేమం కోసం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగా.. పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. రూ.100 చెల్లించి పార్టీ సభ్యత్వం తీసుకుంటే.. భీమ సౌకర్యం వస్తుందని.. కార్యకర్తల కుటుంబాలకు ఇది ఎంతో భరోసా ఇస్తుందన్నారు. కార్యకర్తలకు మంచి చేయాలని లక్ష్యంతో దేశంలోనే ఏ పార్టీ చేయలేని విధంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఎన్నికల్లో ఆశీర్వదించినట్టే సభ్యత్వ నమోదులోనూ పార్టీ కార్యకర్తలు, ప్రజలు ముందుకు వచ్చి సభ్యత్వ నమోదు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, గుడిపాల మండల పార్టీ అధ్యక్షుడు చలిచీమల సుబ్రమణ్యం నాయుడు, పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, రూరల్ మండలం అధ్యక్షుడు శశికర్ బాబు, సీనియర్ నాయకులు బాలాజి నాయుడు, వెంకిటీల సురేంద్ర కుమార్, చెరుకూరి వసంత్ కుమార్, వెంకటేష్ యాదవ్, రాజశేఖర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక మెడికల్ క్యాంపు

**హిందూపురం టౌన్, సూర్య వాస్తవం:** సత్యసాయిజిల్లాలో వినికిడి సమస్యలతో బాధ పడుతున్న 0-19 సం.ల వయసువున్న వారికి ఈనెల 25-10-2024 శుక్రవారం తేదిన హిందూపురం జిల్లా అస్పత్రి లోని డీ ఈ ఏయే సీ భవనం నందు ఉదయం 9 గం ల నుండి మధ్యాహ్నం 2 గం ల వరకు ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగు తున్నదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మంజువాణి ఒక ప్రకటనలో తెలియ చేశారు. వినికిడి సమస్య లేని భారత దేశం కొరకు మరియు వినికిడి సమస్య లేని ఆంధ్రప్రదేశ్ కొరకు రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం లో భాగంగా - దీన్ దయాల్ శ్రవణా ఫౌండేషన్ జాతీయ ఆరోగ్య మిషన్, జాతీయ చెవుడు నిర్మూలన నియంత్రణ కార్యక్రమం(ఎన్ పీ పీ సీ డీ), వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వినికిడి మిషన్లు కొరకు నమోదు కార్యక్రమంలో భాగంగా, వినికిడి సమస్య తో బాధ పడుతున్న వారికి జిల్లా త్వరిత చికిత్స కేంద్రం. ( డీ ఈ ఏయే సీ) ప్రభుత్వ ఆసుపత్రి నందు 25.10.2024 తేదిన క్యాంప్ నిర్వహించడం జరుగునని కావున జిల్లాలో ఉన్న 0-19 సం.ల వయసువున్న వినికిడి సమస్యతో బాధపడుతున్న వారు ఆధార్ కార్డు,రేషన్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, చెవి డాక్టర్ పరీక్షించి రాసి ఇచ్చిన ఓపి చీటీ ఆడియాలజిస్ట్ రిపోర్టు ఈ వివరములు గల డాక్యుమెంట్స్ అన్నియు తీసుకొని రావలెను. పట్టణ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిది లో ఎవరైనా ఈ సమస్యతో బాధపడు చున్నచో వైద్యాధికారులు, ఏం ఎల్ హెచ్ పీ ఏస్ ఏఎన్‌ఎంలు మరియు ఆశా కార్యకర్తలు చౌడు వ్యాధిగ్రస్తులకు తెలియజేసి ఈ క్యాంపునకు తరలించాలని కోరారు. ఈ అవకాశమును శ్రీ సత్య సాయి జిల్లాలోని ప్రజలు విని యోగించుకోవలయునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా మంజువాణి మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్ డా నివేదిత ప్రకటన లో తెలియచేశారు.

# నేనున్నానని..!



(మొదటి పేజీ తరువాయి)
వ్యవస్థ మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, వాటికి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాలని చెప్పారు. తాగునీటి సరఫరా విషయంలో ఏమాత్రం అలసత్వం వహించవద్దని, గ్రామీణులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని చెప్పారు. నిధుల కొరత లేదని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులు వినియోగించుకుని గ్రామీణలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

**ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో బాధితులకు పరామర్శ**
అతిసారం బారిన పడిన గుర్ల గ్రామస్థులు చికిత్స పొందుతున్న గుర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెళ్లారు. పంపింగ్ హౌస్ నుంచి నేరుగా ఆస్పత్రికి చేరుకున్న పవన్ కళ్యాణ్ అతిసారం బారిన పడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. బాధితులకు అందుతున్న వైద్యంపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసులు సంఖ్య పూర్తిగా తగ్గిందని, గత మూడు రోజులుగా వాటర్ ట్యాంకర్ ద్వారా నాగవళి నీరు అందించడంతో గ్రామంలో ఎవరికి వాంతులు, విరేచనాలు లేవని వైద్యులు పవన్ కళ్యాణ్‌కి వివరించారు.
అత్యవసర వైద్యం నిమిత్తం వచ్చే కేసులను నిర్లక్ష్యం చేయవద్దని, అవసరం అయితే మెరుగైన వైద్యానికి విశాఖపట్నం, విజయనగరం తీసుకువెళ్లాలని అధికారులకి సూచించారు. అత్యవసర సమయంలో విధుల్లో 24 గంటలు అందుబాటులో ఉండాలని వైద్యులకు, సిబ్బందికి సూచించారు.

**బాధిత కుటుంబాలకు పరామర్శ...** జిల్లా అధికారులతో సమీక్ష
గుర్ల గ్రామంలో ప్రత్యేక వేదిక వద్ద ఇటీవల అతిసారంతో మృతి చెందిన బాధిత కుటుంబాలను పవన్ కళ్యాణ్ పరామర్శించారు. వారి కుటుంబ పరిస్థితిని, ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి తగిన పరిహారం అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. బాధితులకు ఏ సమస్య వచ్చినా తమ పార్టీ నాయకులకు తెలియజేయాలని బాధిత కుటుంబాలకు సూచించారు. అనంతరం అక్కడే తాగు నీటి ట్యాంకర్ల ద్వారా అందుతున్న నీటి నాణ్యతను మళ్లీ మరోసారి పరిశీలించారు. తాగు నీరు సురక్షితంగా ఉందని తెలుసుకొని, ఇదే నీటిని పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం



జిల్లా కలెక్టరేట్ కు బయలుదేరి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సరఫరా విషయంలో జాగ్రత్తగా ఉండాలని, నిరంతరం సరఫరాను పర్యవేక్షించాలన్నారు. జల్ జీవన్ మిషన్ నిధులను ఉపయోగించుకొని తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చడానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు సూచించారు. గుర్ల వంటి ఘటన జరిగినపుడు వెంటనే తగు రీతిన స్పందించడమే కాకుండా, అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. ప్రజాక్షేమానికి కూటమి ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇస్తుందని, అదే స్ఫూర్తితో అధికారులు పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**రుషికొండ నిర్మాణాలు పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**
**విశాఖపట్నం:** గుర్ల పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం విమానాశ్రయానికి వస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు రుషికొండపై గత ప్రభుత్వం రాజ భవంతుల తరహాలో చేసిన నిర్మాణాలను పరిశీలించారు. గత ప్రభుత్వంలో సుమారు రూ.600 కోట్లను



ఖర్చు చేసి మరీ నిర్మించిన ఈ భవనాలు ఎన్నికల ముందు ఎవరూ చూడటానికి కూడా అప్పటి ప్రభుత్వం అనుమతించలేదు. ఎన్నికల ముందు విశాఖపట్నం పర్యటనలో పలుమార్లు పవన్ కళ్యాణ్ రుషికొండ ప్యాలెస్ గురించి ప్రస్తావించారు. అటుగా వస్తున్న ఉప ముఖ్యమంత్రి ప్యాలెస్ ను ఒకసారి పరిశీలించాలని భావించి లోపలకు వెళ్లారు. 7 అతి పెద్ద భవనాలు, వీటిలోని మూడు ఇళ్లను నిర్మించిన తీరును ఎంపీ ఎం.భరత్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ప్యాలెస్ పరిసరాలను, సీ వ్యూ పాయింట్ ను బయట నుంచే చూసిన పవన్ కళ్యాణ్ అక్కడ పని చేస్తున్న సిబ్బందితో మాట్లాడి, వారితో ఫోటోలు దిగారు. భవనాల ఎత్తు, వాటి విస్తీర్ణం,వాటి మార్కెట్ ధర వంటి విషయాలను, అలాగే న్యాయ పరమైన అంశాలను పవన్ కళ్యాణ్ గారికి యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, విశాఖ కార్పొరేటర్ పి.మూర్తి యాదవ్ వివరించారు. సుమారు 30 నిమిషాల పాటు రుషికొండ ప్యాలెస్ పరిసరాలను పరిశీలించిన అనంతరం అక్కడి నుంచి విమానాశ్రయానికి బయలుదేరారు.

# 20 లక్షల ఉద్యోగాల కల్పనలో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలదే కీలకపాత్ర

(మొదటి పేజీ తరువాయి)
దారులకు మంత్రి లోకేష్ విశదీకరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... దేశంలో పేరెన్నిగన్న పరిశ్రమదారులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేశామని, తరచూ వారితో సమావేశమై పరిశ్రమదారులకు ఎదురయ్యే విధానపరమైన సమస్యలు, సవాళ్లను అధిగమించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో రాబోయే అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు సాధించడంలో ఐటి, ఎలక్ట్రానిక్ రంగాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమదారుల కోసం టైలర్ మేడ్ పాలసీలను రూపొందిస్తామని అన్నారు.

**ఏపిలో ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాల అమలు**
ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు దేశంలోనే అత్యంత సులభతరమైన ఇండస్ట్రీ ఫ్రెండ్లీ పాలసీలను అమలు చేస్తోంది. అన్నిరకాల పరిశ్రమలకు అనువైన ఎకో సిస్టమ్ ఏర్పాటుచేస్తున్నాం. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే నినాదంతో మేము ముందుకు సాగుతున్నాం. 4వసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి గల నాయకత్వంలో అభివృద్ధి దిశగా ఏపి వేగంగా ముందుకు సాగుతోంది. పరిశ్రమలకు వేగవంతమైన అనుమతుల కోసం ఈడిబిని పునరుద్ధరించాం, సరైన ప్రాతిపాదనలతో వచ్చేవారికి తగిన ప్రోత్సాహకాలను అందించడానికి సిద్ధంగా ఉన్నాం. ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్, టెక్నాలజీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పవర్‌హౌస్‌గా మార్చడంపై దృష్టి సారించాం. ముఖ్యంగా విశాఖపట్నాన్ని ఐటి పవర్ హౌస్ గా, అంతర్జాతీయ ఎఐ రాజధానిగా తీర్చిదిద్దడానికి కృతనిశ్చయంతో ఉన్నాం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధికి ఎఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్సిటీ, డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం.

**తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్ గా తీర్చిదిద్దుతాం**
తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్ గా మార్చడానికి పరిశ్రమదారులు సహకారాన్ని కోరుతున్నాం. ఇప్పటికే ప్రపంచంలో పేరెన్నిగన్న డిక్సన్, డైకిన్, టిసిఎల్ కంపెనీలు తమ యూనిట్లను ఏర్పాటుచేశాయి. అనంతపురంలో కియా మోటార్స్ ఇప్పటికే పనిచేస్తోంది, అనంతపురం, కర్నూలు జిల్లాలను ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ, ఈవి కీలక కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి.



అమెరికాలో వాషింగ్టన్ మాదిరిగా ఎపి పరిపాలన కేంద్రం అమరావతిని తీర్చిదిద్దడంపై మా ప్రభుత్వం దృష్టి సారించినట్లు మంత్రి లోకేష్ చెప్పారు.
ఈ సందర్భంగా పరిశ్రమదారులు మాట్లాడుతూ... భారత్ లో మొబైల్ తయారీరంగ అభివృద్ధికి గల అవకాశాలు, అందులో పిఎల్ఐ పాత్రపై గణాంకాలతో వివరించారు. దేశవ్యాప్తంగా ఎసి తయారీ క్లస్టర్లను ఏర్పాటు చేయాల్సి ఉందని, వాటి అవసరం పెరుగుతోందని చెప్పారు. ఎలక్ట్రానిక్స్ రంగంలోమహిళా శ్రామికశక్తి పాత్ర, ప్రాథమిక సమస్యలను కూడా మంత్రికి తెలియజేశారు. అన్నివిధాలా అనువైన వాతావరణంతో వ్యూహాత్మక పెట్టుబడి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోంది. ఎపి అభివృద్ధికి మీ వంతు, సహాయ, సహకారాలు అందించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

## శ్రీ చైతన్య నారాయణ పాఠశాలలో ఇంటర్ అడ్మిషన్స్ చేస్తున్న యాజమాన్యులపై చర్యలు తీసుకోవాలి

**అనంతపురం, సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలు 2025 26 అకాడమిక్ ఇయర్ కి జూనియర్ కళాశాల అడ్మిషన్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఈరోజు అనంతపురం జిల్లా ఇన్చార్జ్ డిఇఓ కృష్ణయ్య గారికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలసి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతరాయుడు కుల్లాయి స్వామి మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా శ్రీ చైతన్య నారాయణ పాఠశాల యాజమాన్యులు ప్రస్తుత విద్యా సంవత్సరం నడుస్తూ ఉన్నప్పుడే 2025-26 అకాడమిక్ ఇయర్ కి సంబంధించి ప్రస్తుతం శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లితండ్రులకు కాల్ చేసి మరియు విద్యార్థులపై ఒత్తిడి తీసుకొని వచ్చి అడ్మిషన్లు చేస్తున్నారని మండిపడ్డారు. మీరు ఇప్పుడే శ్రీ చైతన్య నారాయణ ఇంటర్ కళాశాలలో అడ్మిషన్ చేసుకోవాలని వాళ్లను బలవంత పెట్టడం సరైనది కాదని తెలిపారు.ఇప్పుడు చేరితే మీకు ఫీజు రాయితీ కల్పిస్తామని మాయ మాటలు చెప్పి అడ్మిషన్లు చేసుకున్న తర్వాత విజయవాడ కర్నూల్ కేంద్రాలకు వెళ్తే ఇక్కడ రాసిన ఫీజు కాకుండా లక్షల రూపంలో ఫీజులు తీసుకుంటారు ఇక్కడ అడ్మిషన్ చేసిన వారికి అడిగితే మాకు సంబంధం లేదు వాళ్లు చేయలేదు అని మాయమాటలు చెప్పి విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. విద్యార్థుల తల్లితండ్రులు వారి పిల్లలను ఇంటర్మీడియట్లో తమకు ఇష్టమైనటువంటి కళాశాల చేర్చుకోవడానికి లేకుండా పోవడం బాధాకరమన్నారు. ప్రతి సంవత్సరం కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ జూన్ మాసంలో చేసుకోవాలని ప్రకటిస్తుంది కానీ జూన్ మాసానికి ఇంకా ఎనిమిది నెలలు ఉన్నప్పటికీ ఇప్పటికే అడ్మిషన్లు చేస్తున్న శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థల యాజమాన్యుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యా సంస్థల ఎదుట ఆందోళన




కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలు చెప్పే మాయమాటలకు నమ్మి మీ పిల్లలను ఇప్పుడే చేర్చితే ఫీజు రాయితే కల్పిస్తామని చెప్పి అడ్మిషన్లు చేసుకొని వారి పని అయిపోయిన తర్వాత మనకు అక్కడ ఎంత ఫీజు వేసిన కూడా పట్టించుకోరు కావున వారు చేస్తున్న మోసాలకు మీరు బలి కావద్దని విద్యార్థుల తల్లితండ్రులకు ఏఐఎస్ఎఫ్ గా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంజునాథ్ ఉమా మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నాయకులు హర్ష కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## మృత్యుంజయ హోమం

**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** పట్టణంలోని అగస్త్యేశ్వర ఆలయంలో బుధవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మృత్యుంజయ హెూమం జరుగుతుందని ఆలయ ఈవో కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

## జవాను కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** జవాను రాజేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కడప ఎంపి అవినాష్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డితో కలిసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంలో కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు ఎంపీకి వినతిపత్రం అందజేశారు. ఈ క్రమంలో స్పందించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్తీస్ఘడ్‌లోని అంబుజ్‌మడ్‌లో నక్సల్స్ అమర్చిన ల్యాండ్‌మైన్ పేలి మృతి చెందిన జవాను రాజేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. వీరమరణం పొందిన రాజేష్‌కు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె అని ఆ కుటుంబానికి తక్షణమే ఎక్స్ గ్రేషియా అందించాలని లేఖలో కోరారు. కుటుంబ పోషణకు భార్య స్వాతికి మానవతా దృక్పథంతో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని తెలిపారు.

## చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలి

### - కమిషనర్ మల్లికార్జున



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున శానిటరీ ఇన్స్పెక్టర్లను, సిబ్బంది ని సోమవారం ఆదేశించారు. పట్టణంలోని గంగమ్మ దేవాలయం వీధిలోని చెత్త పాయింట్ వద్ద వున్న చెత్తను సందర్శించి వెంటనే సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ ద్వారా పాయింట్ ను శుభ్రం చేయించారు. అదేవిధంగా అక్కడ చెత్తను పడకుండా ఒకవేళ చెత్త పడినా వెంటనే దానిని తొలగించాలని సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు శానిటేషన్ సెక్రటరీని ఆదేశించారు. అనంతరం డంపింగ్ యార్డ్ నందు పొడి చెత్త కంబస్టబుల్ వేస్ట్ దాల్మియా ఫ్యాక్టరీ కి పంపు విధానం, అక్కడ వర్మీ కంపోస్టింగ్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం కొర్రపాడు రోడ్డు నందు గల డంప్ యార్డ్ ను సందర్శించి లెగసీ వేస్ట్‌ను తొలగించుటకు ఏర్పాటు చేయబోవు మెషినరీని సందర్శించారు.

## పోలీస్ అమరవీరులకు ఎస్వీడీసీ ఘన నివాళి




**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. కళాశాల నుంచి ర్యాలీగా శివాలయం సర్కిల్ నందు కొవ్వొత్తులతో చేరుకొని విధి నిర్వహణ అడుగులలో ఊపిరి త్యాగంగా నీవు చేసిన ప్రతిజ్ఞకు కట్టుబడి అర్పించిన నీ ప్రాణ త్యాగ నిరతి, ఈ సమాజం ఎన్నటికీ మరిచిపోదని, త్యాగమూర్తులను స్మరించుకుందాం అమర పోలీస్ వీరులకు నివాళులు అర్పిస్తాం అనే నినాదాలతో వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరి నారాయణ కళాశాల కోఆర్డినేటర్ గౌరీ శంకర్ ఎన్సిసి మాస్టర్ దావీద్, ఎన్సిసి ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మ హత్య



**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** ఒంటరి జీవితంపై విరక్తిచెందిన ఓ మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మదనపల్లె 2టౌన్ ఏఎస్ఐ రమణ తెలిపారు. పట్టణంలోని అమ్మచెరువు మిట్టలో కాపురం ఉండే లేట్ రమణ భార్య గంగులమ్మ(45) భర్త పదేళ్ల క్రితం చనిపోవడంతో అప్పటినుంచి ఒంటరిగా జీవనం సాగిస్తోంది. దీంతో ఒంటరి జీవితంపై విరక్తి చెందిన ఆమె ఇంట్లో ఉన్న మోల్డింగ్ కమ్మికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు గుర్తించి 2టౌన్ పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ రామచంద్ర ఆదేశాలకు ఏఎస్ఐ రమణ ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహానికి పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్ట్మార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పశు వైద్య కళాశాలలో జాతీయ సదస్సు

**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** స్థానిక పశువైద్య కళాశాలలో ఈ నెల 23-25 తేది వరకు జాతీయ సదస్సు ఎస్వీబిఎస్టీ మరియు ఎస్వీవీయుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుంది. ఈ మూడు రోజులు వివిధ రాష్ట్రాల నుండి, దేశ, విదేశాల నుండి వందల సంఖ్యలో శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారు. పశువైద్యకళాశాలల నిర్వహించే మొట్ట మొదటి జాతీయ సదస్సులకు, ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఇందులో పశువైద్య రంగానికి సంబందించిన వివిధ అంశాలు అనగా పశువుల ఆరోగ్యం మరియు వాటికి సంబందించిన జబ్బులు కాళ్లకు సంబందించిన ఆంత్యత జబ్బులు, పశువుల ప్రత్యుత్పత్తి సంబందిత సమస్యలు వాటి నివారణ, పశు యాజమాన్యము ప్రాముఖ్యత, పశువులకు సంబందిత బయోటెక్నాలజీ, పెంపుడు జంతువుల చేపలకు మరియు ఆటవీ జాతి జంతువుల ఆరోగ్యమం వాటికి సంబందించిన అంశాలపై పరిశోధన పత్రాలు, ఫలితాలు చర్చించబడుతాయి. ఈ కార్యక్రమంలో పశు వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ సూచనలు, సలహాలతో నిర్వహిస్తున్నారు. 23వ తేది ప్రారంభోత్సవము ఉంటుంది ఇందులో అతిధులుగా ఎస్వీవీయు విసి, డీన్ మరియు ఇతర ప్రముఖ సంస్థల ముఖ్య వ్యక్తులు విచ్చేస్తున్నారు. ఈ కార్యక్రమం డాక్టర్ రాజ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతుంది. కళాశాల భోధన సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

# గ్రామాలలో సీసీ రోడ్లకు భూమి పూజ

### - ఎమ్మెల్యే షాజహాన్ బాషా





**మదనపల్లె, సూర్య వాస్తవం:** మండలంలోని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకే పల్లె పండుగకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు. మదనపల్లి నియోజకవర్గంలో వరసగా మూడో రోజు సీసీ రోడ్ల భూమి పూజ సంబరాలు కొనసాగాయి. శనివారం రామసముద్రం, ఆదివారం నిమ్మనపల్లి మండలాల్లో 85 రోడ్లకు భూమి పూజలు చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేడు మదనపల్లి గ్రామీణ మండలంలో 65 సిసి రోడ్లకు భూమి పూజలు నిర్వహించారు. ఉదయం 8 గంటలకే సిటిఎం కస్బాలో సిసి రోడ్లకు భూమి పూజ ప్రారంభించిన ఎమ్మెల్యే సిటిఎం-1 లో చిన్నాయన చెరువు పల్లి,సిటిఎం క్రాస్ రోడ్డు పంచాయతీలో కొత్తపేట, అడ్డగింటివారిపల్లి, సోమలగడ్డ,దుబ్బిగానిపల్లి పంచాయతీలో ఎనుములవారిపల్లి, కొత్తవారిపల్లి పంచాయతీలో ఎదురు గుమ్మలపల్లి,పోతబోలు పంచాయతీ సిద్ధమ్మ గారిపల్లి, కొత్తగాండ్లపల్లి, బాలాజీ కాలనీ, ఇసుక నూతపల్లి, టి.ఎన్.ఆర్ కాలనీ, బసినికొండ, వలసపల్లి నవోదయ కాలనీ, కొత్తఇండ్లు, పెంచుపాడు ఈశ్వరమ్మ కాలనీ, కొత్తపల్లి పంచాయతీలలో 68 సీసీ రోడ్లకు భూమిపూజ నిర్వహించారు. ఎంపీపీ వెలుగు రెడ్డమ్మ చంద్ర, సర్పంచ్ ఆనంద పార్థసారథి, తెలుగుదేశం నేతలు ప్రభాకర్ రెడ్డి, రెడ్డి స్వామి, చల్లా నరసింహులతో కలసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని,ఇందుకు నిదర్శనమే మదనపల్లి నియోజకవర్గంలో 6 కోట్ల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఐదేళ్లలో వైసిపి పాలనలో మౌలిక వసతులు లేక గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలలోనే పెద్ద మొత్తంలో రాష్ట్ర వ్యాప్తంగా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం గొప్ప విషయమని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని, రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు. తట్టివారి పల్లి సచివాలయం వద్ద తెలుగుదేశం నాయకులు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ జెండాను ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆవిష్కరించారు, ఈ సందర్భంగా కేకు కట్ చేసి కార్యకర్తలకు స్థానిక ప్రజలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలోజనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, తెలుగుదేశం నాయకులు నాదెండ్ల విద్యాసాగర్, షంషీర్, పెంచుపాడు స్వామి, జెసిబి వేణు, రఘుపతి నాయుడు, ఒంటిమిట్ట శ్రీనివాసులు, ప్రసాద్ నాయుడు, సహదేవ నాయుడు, జయరామ్ యాదవ్, రామాంజులు, తిమ్మ రాయుడు తెలుగు యువత మండల అధ్యక్షుడు వెంకటరమణ యాదవ్,రాయచోటి శశి కుమార్,సర్పంచ్ ప్రభాకర్, జెసిబి మధు, ఉత్తమ్ రెడ్డి, నాగరాజ లక్ష్మీపతి, మహేష్, నాయి బ్రాహ్మణ సంఘం మంజునాథ్, సాజిద్, నిషా అహ్మద్, మిట్టపల్లి రాజు, చలపతి, చల్లా శ్రీనివాసులు, కత్తి లక్ష్మన్న,చుక్కా విజయ్ కుమార్,శ్రీరామ వినోద్, నవీన్ చౌదరి, పెరవలి మధు, సూరపు సురేంద్రారెడ్డి, పూలకుంట్ల హరి బాబు, మల్లికార్జున, రెడ్డి రాయల్, బీదం గురునాథ్ యాదవ్, నాగమణి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతుల్లో పంట సాగు చేస్తే లాభాలు

### - సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ







**దువ్వూరు, సూర్య వాస్తవం:** రైతులు యాజమాన్య పద్ధతులలో మినుము పంట సాగు చేస్తే అధిక లాభాలు వస్తాయని కె.వి.కె వనిపెంట సీనియర్ శాస్త్రవేత్త యు. బాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం కృషి విజ్ఞాన కేంద్రం, వనిపెంట నందు కోరమాండల్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారితో కలిసి సంయుక్తంగా మినుము పంట యాజమాన్య సాగు పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలక్రిష్ణ, సీనియర్ శాస్త్రవేత్త, మరియు అధిపతి మినుము సాగు గురించి సవివరంగా చర్చిస్తూ, విత్తన శుద్ధి, పొలం తయారి, పోషక యాజమాన్యము, చీడ, పీడల నిర్మూలన పద్ధతుల గురించి విశ్లేషించారు. కోరమాండల్ జోనల్ మేనేజర్ రమణారెడ్డి మినుము పంట పై ఉపయోగించే వివిధ రకాల రసాయనాలు వాటి ఉపయోగాలు,డ్రోన్స్ వినియోగం గురించి తెలిపారు. వనిపెంట ఎఫ్ సి ఓ చైర్మన్ బాల నరసింహారెడ్డి వివిధ గ్రామల్లో సాగు చేసే మినుము వాటి ఆవశ్యకత ను పంటలో చేపట్టవలసిన వివిధ పనులు గురించి తెలయచేశారు. కడప ఏరియా మేనేజర్ నర్సిరెడ్డి మరియులింగారెడ్డి వివిధ కోరమండల్ కంపినీ వారి ఉత్పత్తుల గురించి క్లుప్తంగా తెలియజేశారు. ఉద్యానవన శాఖ శాస్త్రవేత్త డాక్టర్ ఫిరోజ్ హుస్సేన్ మాట్లాడుతూ అరటి, పసుపు సాగులో మెలుకువలు గురించి వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ కాంతి శ్రీ వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులు గురించి వివరించారు. ఈ అవగాహన సదస్సుకు వివిధ గ్రామాల నుంచి వంద మందికి పైగా రైతు సోదరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం



**పులివెందుల, సూర్య వాస్తవం ప్రతినిధి:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా దివ్యాంగులకు ట్రాఫిక్ సిఐ హాజీవల్లి దుప్పట్లు ( బ్లాంకెట్స్) వితరణ. ప్రజా రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగం చిరస్మరణీయం సమాజంలోని ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ, కంటి మీద కునుకు లేకుండా నిరంతరం పనిచేస్తూ, ప్రజల కోసం, దేశం కోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు ఆచంద్రతారార్కం చిరస్మరణీయంగా నిలుస్తాయని, వారు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని, ప్రతియేటా పోలీసు అమరవీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని, పులివెందుల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హాజీ వలి పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో పులివెందుల పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో 30 మంది దివ్యాంగులకు హాజీవల్లి దుప్పట్లు పంపిణీ చేశారు.

## ఏపీలో సూపర్ సిక్స్ పథకాలు అవుతాయా.. లేదా..?




**పులివెందుల, సూర్య వాస్తవం ప్రతినిధి:** ఏపీలో సూపర్ సిక్స్ పథకాలు ఎప్పుడు అమలు అవుతాయ్..? అసలు అవుతాయా.. లేదా..? ఒకవేళ ఐతే ఎప్పుడు..? అని టీడీపీ కూటమికి ఓటేసిన ఓటర్లు, లబ్ధిదారులు వేయి కళ్ళతో ఎదురు చూసి చూసి ఇప్పుడుప్రజలు గందరగోళంలో పడిపోయారు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా పులివెందుల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గల్లీ నుంచి ఢిల్లీ వరకూ ఉన్న తెలుగు ప్రజలు కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ 6 పథకాల గురించి చర్చించు కుంటునరని దీనికి అసెంబ్లీ, మీడియా.. ఇంటర్వ్యూలలో నేతలు, మంత్రులు ఆఖరికి ముఖ్యమంత్రి కూడా పథకాల గురుంచి మాట్లాడుతూ చేతులు ఎత్తేసినట్టే అన్నట్టుగా చెప్పడంతో ప్రజల్లో మరింత గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి సంపద సృష్టిస్తా.. పేదలకు పంచూతా అని చెప్పిన విజీనరీ, అభివృద్ధికి కేరాఫ్ అడ్రెస్స్ అని చెప్పి చంద్రబాబు ఇప్పుడు ఏం చేస్తున్నారు.

## జవాన్ మృత దేహానికి నివాళులు



మైదుకూరు, సూర్య వాస్తవం: మృతి చెందిన కొడవటికంటి రాజేష్ మృత దేహానికి పూల గుచ్ఛం తో నివాళులు అర్పించిన బ్రహ్మంగారిమఠం మండల టిడిపి నాయకులు ఎస్ ఆర్ శ్రీనువాసుల రెడ్డి, పోలిరెడ్డిమైదుకూరు నియోజక వర్గం శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు వీరాజవాన్ కొడవటికంటి రాజేష్ మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబంతో విషయాలు తెలుసుకున్న మండల నాయకులు ముడమాల పోలిరెడ్డి, ఎస్ ఆర్ శ్రీనివాసులరెడ్డి, వీర జవాన్ కు నివాళిలు అర్పించిన వారిలో బోలా శ్రీనివాసులు, గురయ్య, ఆరవ రఘు, తోట్లపల్లె ప్రతాప్ రెడ్డి, పెంచలరెడ్డి, తిప్పిన మాధవనాయుడు, పురుసోత్తంరెడ్డి, సురేంద్ర , శ్రీరాములు తోట్లపల్లిచిన్న,గోపాల్, నరసింహారెడ్డి, ఎస్ ఎఫ్ ఐ నాయకుడు సునీల్, పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసులందరికీ జోహార్లు





**సిద్దవటం, సూర్యవాస్తవం:** పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేనిదని 11వ ఏపీఎస్పీ బెటాలియన్ ఇంచార్జ్ కమాండెంట్ డి. నాగేశ్వరప్ప తెలిపారు. బెటాలియన్ లో సోమవారం జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి ఇంచార్జ్ కమాండెంట్ డి. నాగేశ్వరప్ప ముఖ్య అతిధిగా విచ్చేసి బెటాలియన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి అమరులైన పోలీసు వీరులకు ఘనంగా నివాళులను అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, 1959 అక్టోబర్ 21 న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సీఆర్పీయఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి తమ ప్రాణాలు అర్పించారన్నారు. అమరవీరుల ధైర్యాన్ని మరియు త్యాగాన్ని స్మరించుకోవడానికి, మరియు యూనిఫామ్ ధరించి, దేశానికి సేవ చేస్తున్న వారి సేవలను గుర్తించుకోవడానికి అక్టోబర్ 21 న పోలీసు సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నా మన్నారు. దేశ సరిహద్దులలో పర్వతశ్రేణులు, మంచు కొండలు వంటి క్లిష్ట పరిస్థితులు ఉంటాయని, అయినప్పటికీ మన జవానులు దేశ రక్షణలో నిరంతరం మునిగి ఉంటారన్నారు. రాష్ట్రంలోని పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజల భద్రతకు భరోసా కల్పించడంలో, చట్టాలను పరిరక్షించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. దేశభద్రత కోసం రేయనక, పగలనక విధినిర్వహణలో ఉన్న పోలీసు కానిస్టేబుళ్ళు, అధికారులు విధులను విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా వారు తమ ప్రాణ త్యాగాలను, సేవలను సింహావలోకనం చేసుకుంటూ సేవల అర్థాన్ని పరమార్ధాన్ని గుర్తిస్తూ కొనియాడటం మనందరి కర్తవ్యమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో పోలీసుల వీరమరణాల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూనే ఉందన్నారు. అయినప్పటికీ ధైర్యంతో పోలీసులు ముందుకు దూసుకుపోతూనే ఉన్నామని, ఉగ్రవాదం, తీవ్రవాదం, కరుడుగట్టిన మతోన్మాదం మితిమీరిపోతున్న ప్రస్తుత తరుణంలో పోలీసు వృత్తి ప్రాణాలతో చెలగాటం అని తెలిసి కూడా వాటిని లెక్కచేయక ప్రజాసేవలో నిమగ్న మవు తున్నా మన్నారు. అనేక క్లిష్ట పరిస్థితులలో అనగా అగ్నిప్రమాదాలు, తుఫాన్ (సైక్లోన్)లు సంభవించు సందర్భాలలో పోలీసుల పాత్ర చాలా ఉందని, ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కోవిడ్ మహమ్మారి నుంచి ప్రజలను కాపాడే క్రమంలో పోలీసులు ఫ్రంట్ లైన్ వారియర్స్ ఉన్నారన్నారు. పోలీసులు ఇతర రక్షణ విభాగాలలో భారతదేశం అంతటా ప్రాణాలకు తెగించి దేశ రక్షణలో భాగంగా ఉన్నారన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కు చెందిన శామ్యూల్, రమేష్ లు ప్రాణాలు కోల్పోయి అమరులయ్యారని వారితో పాటుగా ఈ ఏడాది దేశవ్యాప్తంగా అమరులైన 216 మంది పోలీసు అమరవీరులు అందరికీ జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు థియోఫిలాస్, ఆర్.ఐ లు అలీబాష, కే.వి రమణ, సి.ఆర్.కే రాజు, టి. శ్రీనివాసరావు, గోవిందరాజు, రేంజర్ కళావతి, బెటాలియన్ యూనిట్ ఆసుపత్రి వైద్యధికారి దివ్యారాణి, ఆర్.ఎస్.ఐలు బెటాలియన్ పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు

**మైదుకూరు, సూర్య వాస్తవం:** మైదుకూరు లోని వనిపెంట్ రోడ్లో ఉన్నటువంటి శ్రీబాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల స్మరణ దినోత్సవంను, చతిస్గడ్ మీజాపూర్ విండో డిబేట్ బోర్డర్లో నక్సలమర్చిన మైనింగ్ బాంబు ఘటనలో వీరమరణం పొందిన జవాన్ రాజేష్ గారికి, బద్వేల్ కు చెందిన ఇంటర్ విద్యార్థిని దస్తగిరమ్మ ను ప్రేమ పేరుతో వేధించి చివరికి పెట్రోల్ పోసి కాల్చిచంపిన ఆ కిరాతకు రాక్షసుడిని కఠినంగా శిక్షించాలంటూ మౌనం పాటిస్తూ నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించిన ఉపాధ్యాయుల విద్యార్థులు ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ 1. శాంతి భద్రతలకు రక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన ప్రాణాలను కోల్పోయిన పోలీసుల త్యాగాలు మరువలేనివని జోహార్ అమరవీరులారా అంటూ దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినం గా పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ఆరంభమైంది. మిలటరీ ఎత్తుగడలకు చైనా సరిహద్దులోని భారత భూ భాలైన లడఖ్, సియాచిన్ ప్రాంతాలు కీలకమైనవి. సరిహద్దు భద్రతాదళం, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే బాధ్యతను కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ సిఆర్పిఎఫ్ బలగాలు నిర్వర్తించేవి. 1959 అక్టోబరు 21 న డీఎస్పీ కరమ్, సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21




మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా, చైనా రక్షణ బలగాలు సియాచెన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడింది. ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారు. హాట్ స్ప్రింగ్స్ అంటే వేడి నీటిబుగ్గ అని అర్థం. కానీ భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్స్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్రస్థలంగా రూపు దిద్దుకుంది. ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీ అని 2. చతిస్గడ్ మీజాపూర్ ఇండో డిబేట్ బార్డర్లో బ్రహ్మంగారిమఠం మండలం పాపిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన జవాన్ కొడవటి కంటి రాజేష్ నక్సలు అమర్చిన మైనింగ్ బాంబు ఘటనలో వీరమరణం పొందాలని దేశం కోసం పనిచేస్తున్న అమరవీడికి మౌనం పాటిస్తూ కన్నీటి వీడ్కోలు పలుకుతూ ఘన నివాళులు అర్పించడం జరిగింది. 3. బద్వేల్ సమీపంలో హత్యకు గురైన దస్తగిరమ్మ ఇంటర్ విద్యార్థి 16 ఏళ్ల బాలిక ప్రేమ పేరుతో వేధించి రాబందుల కామ వాంఛను తీర్చుకొని చివరికి పెట్రోల్ పోసి నిప్పంటించిన దారుణ ఘటన బద్వేల్ చెందిన విఘ్నేశ్ ఈ దారుణానికి ఒడిగొట్టాడు ఆ రాక్షసుడిని కఠినంగా శిక్షించి బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలని నిరసన తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించడం జరిగింది. విద్యార్థులు సమాజంలో పలు విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమస్య వస్తే స్నేహితులకు కానీ ఉపాధ్యాయులకు కానీ తల్లిదండ్రులకు తెలియజేయాలని మీపై ఏదైనా ప్రమాదం జరుగుతున్నప్పుడు వాటిని ముందుగానే పసిగట్టి జాగ్రత్తగా పడాలని అపరిచితులైన మోసగాళ్లు నమ్మవద్దని కళాశాలలో ఎవరైనా ర్యాగింగ్ పాల్పడిన సహించేది లేదని వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యార్థులు చదువులపై శ్రద్ధ పెట్టి ఉన్నత భవిష్యత్తుపై అడుగులు వేయాలని ఏ సమస్యలు అడ్డు రాకుండా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల తమరు వెంట ఉంటారని ఇటువంటి భయాలకు గురి కాకుండా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# హత్య కేసులో నిందితుల అరెస్టు





**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** జిల్లాలో సంచలనం రేకెత్తించిన కురబలకోట కు చెందిన చింతకాయల వ్యాపారి వేంపల్లి ఖాదర్ భాషా హత్య కేసు నిందితులను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. హంతకుల అరెస్టుకు సంబంధించి మదనపల్లె డిఎస్పి కొండయ్య నాయుడు, రూరల్ సర్కిల్ సీఐ రమేష్, ముదివేడు ఎస్సై దిలీప్ కుమార్ మీడియాకు తెలిపిన వివరాలు.. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజక వర్గంలోని కురబలకోటకు చెందిన నూర్ భాషా సులేమాన్ (44) గత 14 ఏళ్లుగా కువైట్ లో డ్రైవర్ గాపని చేస్తూ ఉన్నాడు. సులేమాన్ భార్య కురబలకోటలో ఉంటూ స్థానికంగా ఉన్న తన వ్యవసాయ భూమిని జీతగాడు వేంపల్లి ఖాదర్ బాషాతో వ్యవసాయ పనులు చేయించేది. సులేమాన్ భార్యతో ఖాదర్బాషా అక్రమ సంబంధం ఉందన్న పుకార్లు నడుస్తుండడంతో ఆగ్రహం పెంచుకున్న సులేమాన్ కురబలకోటలో ఉండే తన మేనల్లుడు కల్లూరి అబ్దుల్ రహీం అలియాస్ అబ్దుల్లా సాయంతో తన భార్యతో అక్రమ సంబంధం ఉందన్న పుకార్లకు స్వస్తి చెప్పాలని సులేమాన్ భార్య ద్వారా ఖాదర్ బాషా ను పని నుండి మానిపించాడు. అనంతరం కల్లూరు అబ్దుల్ రహీం పొలం పనులు చూసుకుంటూ వచ్చాడు. దీంతో జీవనోపాధిని కోల్పోయిన ఖాదర్ భాషా కడుపు మంటతో ఇటీవల అబ్దుల్ రహీమ్ ను స్థానిక బస్టాండ్ సెంటర్ దగ్గర అతని భార్య ముందే తిట్టాడు. దీంతో బంధువుల వద్ద పరువు పోయిందని కుట్ర పన్ని అబ్దుల్ రహీం అలియాస్ అబ్దుల్లా(26) అదే ఊరికి చెందిన తన స్నేహితుడు టేకుల పాలెం అరుణ్ కుమార్ 25తో కలసి సులేమాన్ ఖాదర్ బాషా హత్యకు కుట్ర పన్ని పథకం వేకున్నారు. అనుకున్నట్లు గానే సులేమాన్ ఆదేశాలతో ఈనెల 18 రాత్రి 7 గంటల 45 నిమిషాలకు ఖాదర్ బాషా స్థానిక మసీదుకు నమాజ్ కు వెళ్లి వస్తుండగా మాట్లాడే పని ఉందని స్కూటీలో తోడుకొని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జికి సమీపంలోని డంపింగ్ యార్డ్ వద్దకు వచ్చి, అక్కడ ముందుగానే వెంట తెచ్చుకున్న కత్తులతో ఖాదర్ బాషా గొంతులో పొడిచి హత్య చేసి చంపి పరారయ్యారని డిఎస్పీ చెప్పారు. హత్య జరిగినట్లు సమాచారం రావడంతో వెళ్లి మృతదేహం పరిశీలించగా వేంపల్లి ఫకృద్దీన్ కొడుకు చింతకాయల వ్యాపారి ఖాదర్ బాషా హత్యకు గురైనట్లు నిర్ధారణకు రావడం జరిగిందన్నారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించి, అన్నమయ్య చిల్ల ఎస్పీ, డిఎస్పీ కొండయ్య నాయుడు ఆదేశాలతో కేసు నమోదు చేసి విభిన్న కోణాల్లో లోతుగా దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు. దర్యాప్తులో హత్య చేసిన అనంతరం బైక్ లో వెళుతూ నిందితులు రోడ్డు ప్రమాదానికి గురై పోలీసులకు చిక్కడం జరిగిందన్నారు. అనంతరం వారిని విచారించగా హత్య కేసు ఉదంతం బయట పడిందని చెప్పారు. దీంతో నిద్దులను సోమవారం కృపలకోట వద్ద అరెస్టు చేశామని డిఎస్పి చెప్పారు. అంతకుల వద్ద కత్తులు స్వాధీనం చేసుకుని బయట నిసీజ్ చేశామన్నారు. అలాగే నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ రమేష్ ఎస్ఐ దిలీప్ కుమార్ సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.

# ఉప్పరపల్లిలో మద్యం దుకాణం వద్దు

## - ఎక్సైజ్ సీఐకి వినతి పత్రాన్ని అందజేసిన మహిళలు



సిద్దవటం, సూర్యవాస్తవం: ఉప్పరపల్లె గ్రామ పంచాయతీ సాయినగర్ లో మద్యం షాపును ఏర్పాటు చేయవద్దని ఆ ప్రాంతం మహిళలు సోమవారం సిద్దవటంలోని ఎక్సైజ్ పోలీసుల స్టేషన్ లో ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సిద్ధవటం మండలంలోని ఉప్పరపల్లె గ్రామ పంచాయతీ సాయినగర్ లో మద్యం షాపును ఏర్పాటు చేయడం వల్ల మద్యం తప్పతాగడం వల్ల గ్రామాల్లో సమస్యలు వస్తాయని. నియమ నిబంధనల ప్రకారం మద్యం షాపును ఏర్పాటు చేసుకోవాలని, తమ గ్రామంలో మద్యం షాపు వద్దంటూ మహిళలు తెలిపారు. ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు సిద్ధవటం మండలంలో 5 మద్యం షాపులు ఉన్నాయని ఎండోమెంటు పరిదిలో ఉన్న గుడికి, పాఠశాలకు 100 మీటర్ల అవతల మద్యం దుఖాణం ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని, పల్లె ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విక్రుయిస్తే కఠినమైన చర్యలు తప్పవని అన్నారు. ఉప్పరపల్లె లోని సాయినగర్ లో మద్యం షాపును గృహాల మధ్య ఏర్పాటు చేశారని ఆప్రాంతం మహిళలు తెలియజేశారని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని, నియమ నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం షాపులు ఉంటే చర్యలు తీసుకుంటామని సీఐ అన్నారు.

# అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

## - ఎంపీడీవో సి.రామకృష్ణ



**దువ్వూరు, సూర్య వాస్తవం:** మండల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మండల అభివృద్ధి అధికారి సి. రామకృష్ణ మండల అధికారులను ఆదేశించారు. సోమవారం మండల ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి వారికి న్యాయం చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు వివిధ రకాల అర్జీలు అందించారు. వీటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని మండల అధికారులకు సూచించారు. అలాగే జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో మండల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇంచార్జ్ డిఇ గోపాలకృష్ణ, ఈఓపిఆర్డి హరికృష్ణ ,ఏపీవో వసంత కుమార్, మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి, సౌజన్య, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే



**దువ్వూరు, సూర్య వాస్తవం:** వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకుని కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, సోమవారం దువ్వూరు మండలం, చింతకుంట గ్రామానికి చెందిన సిఎస్ మాగ్బుల్ బాషా కుమారుని వివాహం చాగలమరి గ్రామంలో జరిగింది. ఈ వివాహ వేడుకలో పాల్గొని వధువు వరులను ఆశీర్వదించిన మైదుకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఈ కార్యక్రమంలో మండల నాయకులు కోగటం వీరారెడ్డి, వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కుల మంజూరు

## - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల, సూర్య వాస్తవం ప్రతినిధి:** నియోజకవర్గానికి చెందిన కాచర్ల రమీజా, చందుల కోటి రెడ్డి, రామిరెడ్డి పురుషోత్తం రెడ్డి, సన శృతిలయ, ఉమ్మినేని గంగి నాయుడు, లింగాల వెంకట రంగారెడ్డి, సౌమ్య కృష్ణయ్య, పందిళ్ళపల్లి నిహాల్ రెడ్డి, కొమ్మ లక్ష్మీ దేవి, మేకల దితేంద్ర కుమార్ లు అనారోగ్యానికి గురై వివిధ హాస్పిటల్లో చికిత్స చేయించుకున్నారు. వీరందరికీ శాసనమండలి సభ్యులు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి దాదాపు పది లక్షల రూపాయల చెక్కులను మంజూరు చేయించడం జరిగింది. సోమవారం ఉదయం శాసనమండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గారు బాధిత కుటుంబసభ్యులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి రావడానికి కృషి చేసిన శాసనమండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీసు అమరవీరులకు నివాళులు







**చిత్తూరు – సూర్య వాస్తవం :** విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరులను స్మరించుకోవడం మన భాధ్యత అని, వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివని చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమ రావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐ.ఏ.ఎస్. జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపిఎస్ మరియు లు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సంధర్బంగా సోమవారం చిత్తూరు ఆర్మ్డ్ రిజర్వు పేరడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. చిత్తూరు జిల్లా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమ రావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐ.ఏ.ఎస్. జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపిఎస్ లు స్మృతి పరేడ్ కు హాజరై, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా జడ్జి ఈ.భీమ రావు మాట్లాడుతూ. పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించు కుంటామన్నారు. ప్రజాశ్రేయస్సు, శాంతి భద్రతలే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా పోలీసులు తమ ప్రాణాలను లోడ్డి విధులు నిర్వహిస్తున్నారని, పోలీసులకు ప్రజల సహకారం చాలా అవసరం అన్నారు. జిల్లాలోని పోలీసులు అండగా ఉంటూ అనేక రకాలుగా వారిని ఆదుకుంటామన్నారు. పోలీసులు పడుతున్న కష్టాన్ని శ్రమను గుర్తిస్తే వారికి అదే సంతోషం ఇస్తుందన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకోవడం మన బాధ్యతన్నారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం అన్నారు. శాంతి భద్రతల కట్టడిలో పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తున్న పోలీసులను సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందన్నారు.

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐ.ఏ.ఎస్ గారు మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న పోలీసు దళాలపై జరిగిన దురదృష్టకర సంఘటనను గుర్తు చేసుకుంటూ, వారి త్యాగాలను స్మరించుకోవడం ఎంతో ప్రాముఖ్యత కలిగినదని అన్నారు. దేశానికి, సమాజానికి పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకోవడం ద్వారా వారి ధైర్యం, శ్రేయోభిలాషతను గౌరవిస్తున్నామని అన్నారు. అమరవీరుల త్యాగాలు భారతదేశం కోసం ఇచ్చిన అత్యున్నత సేవల కిందకు వస్తాయని, వారి స్ఫూర్తిని ప్రతి ఒక్కరం మదిలో దాచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీసులు సమాజంలో శాంతి భద్రతలు నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని, వారి త్యాగాల స్మరణే మన బాధ్యత అని ఆయన సూచించారు.

జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపిఎస్ మాట్లాడుతూ, పోలీసులు ప్రజల రక్షణ కోసం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ ప్రేరణాత్మకమని, వారి స్ఫూర్తితో పోలీసు శాఖ నిరంతరం ప్రజల కోసం సేవలందిస్తుందన్నారు. అమరవీరుల సంస్మరణ ద్వారా ప్రతి ఒక్కరికి దేశభక్తి, విధిపట్ల నిబద్ధత, సేవాభావం వంటి విలువలు తక్కించుకోవాలని ఎస్పీ అన్నారు. "పోలీసులు దేశ రక్షణకు సమానమైన సేవలను అందిస్తారు. వారి ప్రాణాలు అర్పించడం వల్లే సమాజంలో శాంతి, భద్రతలు కాపాడబడుతున్నాయి" అని ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ అమరవీరులు చూపిన ధైర్యం, క్రమశిక్షణ ప్రతి ఒక్క పోలీసు సిబ్బందికి ఆదర్శప్రాయమని, వారు చూపిన మార్గంలో కష్టాలను తట్టుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీసు శాఖ నిస్వార్థంగా పనిచేసే సేవా భావం, ధైర్యసాహసాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల భద్రత, శాంతి స్థాపనకు కట్టుబడిన వారని స్పష్టం చేశారు. అదే విధంగా, పోలీసు అమరవీరుల స్మారక స్థూపాలకు ప్రతి ఒక్కరూ ఆరాధనగా నివాళులు అర్పించాలన్నారు. అమరులైన వారి కోసం శ్రద్ధాంజలి ఘటిస్తూ, నివాళులర్పించి 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. అమరులైన పోలీసు కుటుంబాల వారిని శాలువతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్. జి. నాగేశ్వర రావు, చిత్తూరు ఎస్ పి పి ఓ టి.సాయినాథ్, పలమనేరు డి.ఎస్పీ ప్రభాకర్, కుప్పం డి.ఎస్పీ పార్థసారధి, ఏఆర్ డిఎస్పి లు ఇలియాస్ బాష, మహబూబ్ బాష, పట్టణంలోని అందరు సి.ఐ లు, ఆర్.ఐ. లు, ఎస్సై లు, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఉదయ్ కుమార్ మరియు పోలీసు కుటుంబాలు పాల్గొన్నారు.

# హత్య కేసులో గోవిందమ్మకు జీవితకాల శిక్ష

చిత్తూరు, సూర్యా వాస్తవం: అక్రమ సంభందం వద్దు అని చెప్పిన భర్త పై కిరోసిన్ పోసి నిప్పు అంటించి అతి కిరాతకంగా హత్య చేసిన గోవిందమ్మా అనే మహిళ కు జీవిత కారగారా శిక్ష.. చిత్తూరు జిల్లా యస్ పి. మణికంఠ చందవోలు ఐపీఎస్ వారి ప్రత్యేక కేసు నిర్వహణ చొరవ తో పాలసముద్రం మండలం నరసింహాపురం గ్రామంలో కాపురం ఉండు లేట్ గణేష్ రెడ్డి భార్య మల్లికా పిర్యాదు మేరకు చిత్తూరు జిల్లా, పాలసముద్రం పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్. 60/2017 యు/సెచ్. 302 ఐపిసి కేసు నమోదు చేసిన పాలసముద్రం పోలీసులు.

కేసు వివరాలు : చిత్తూరు జిల్లా, పాలసముద్రం మండలం, నరసింహాపురం గ్రామం లో కాపురం ఉన్న లేట్ గణేష్ భార్య మల్లికా తన కుమారుడు పేరు మునివేలు కు 12 సంవత్సరాల క్రితం తన కుమారుడు మునివేలు కు అదే గ్రామానికే చెందిన కృష్ణారెడ్డి కుమార్తె గోవిందమ్మ ను వివాహం చేసినారు వారికి ఒక కుమారుడు పేరు నంద కుమార్. అతను తిరుమలరాజపురం హై స్కూల్ నందు 6 వ తరగతి చదువుతున్నాడు. మల్లికా ఆమె కుమారుడు కోడలు మరియు మనవడు అందరం ఊరి బయట గల వారి పొలంలోని పెంకుటిల్లు లోనే కాపురం ఉండే వారు . పెళ్ళైనప్పటి నుండే ఆమె కోడలు భర్త మాట వినక ఇంటి పని, పొలం పని చేయక అడిగితే భర్తతో గొడవపడి వాళ్ళ అమ్మ వాళ్ళ ఇంటికి వెళ్ళిపోయేది. అలా వెళితే 10, 15 రోజులపాటు తిరిగి వచ్చేదికాదు. ఇలా వెళ్ళినప్పుడు ఆమె కోడలు గోవిందమ్మ మా గ్రామంలోని మరియు చుట్టుప్రక్కల గ్రామాలలోని పలువురితో అక్రమ సంబంధం పెట్టుకొని వుండినది. ఇది తెలిసి భర్త మునివేలు పలుమార్లు ఆమెను దండించినప్పటికీ ఆమె తన పద్ధతి మార్చుకో కుండా చెడు తిరుగుడు తిరుగుతున్న కారణంగా మునివేలు కొన్ని సంవత్సరాల నుండి తాగుడికి బానిసై భార్యతో గొడవ పడి తన పద్ధతి మార్చుకోమని చెప్పే వాడు అప్పుడు గోవిందమ్మా వారి మాట లెక్క చేయక నేను ఇలానే వుంటాను, ఇదో ఒక రోజు నిన్ను చంపకుండా వదలను అని చెబుతుండేది. అంతే కాకుండా మునివేలు కు కొంత అప్పులు వుండటంతో ఆస్తిలో కొంత బాగాన్ని అమ్మేయాలని గత కొన్ని రోజులనుండి భేరమాడుతుందినాడు. కాని గోవిందమ్మా ఆస్తి తన కుమారుడు నంద కుమార్ పైన రాసి వెయ్యాలని చెప్పడంతో భర్త మునివేలు భార్య గోవిందమ్మా తో తరచు గొడవపడేవారు. గోవిందమ్మా తన కుమారుడు నంద కుమార్ ను పిలుచుకొని తన పుట్టింటికి వేల్లిపోయినది. మల్లికా తన కుమార్తె మునేశ్వరి కి పెద్ద ఆపరేషన్ జరిగి వుండటంతో ఆమె తన కుమార్తె ఇంటికి వెల్లిపోగా. ఇంట్లో మునివేలు ఒక్కడే



ఉండినాడు. తేదీ 17-10-2017 వ తేది మునివేలు తన చెల్లి కి ఫోన్ చేసి తన భార్య గోవిందమ్మ తనంతట తానుగా ఒక్కటిగా ఇంటికి వచ్చినది అని ఏదో ఇంట్లో పని చేసి వెళ్ళి పోయినదని చెప్పినాడు. తిరిగి 24-10-2017 వ తేదీ ముని వేలు వారి అమ్మకు ఫోన్ చేసి తన భార్య గోవిందమ్మా రోజు ఏదో సమయంలో వచ్చి వెలుతావున్నదని ఈ రోజు కూడా వచ్చి ఇంటివద్దనే వుందని చెప్పినాడు. అంతట ముని వేలు ని అతని అమ్మ జాగ్రత్తగా వుండు రాత్రి పొలం వద్ద పనుకోవద్దు ఊర్లో మన బందువుల ఇళ్ళలో ఎవరి ఇంట్లో అయినా పడుకో అని చెప్పినది . తరువాత అదేరోజు రాత్రి సుమారు 2.00 గంటల ప్రాంతంలో వారి గ్రామస్థుడు మురుగేష్ రెడ్డి అనే కన్నన్ అను అతను ముని వేలు చెల్లి మునీశ్వరి కు ఫోన్ చేసి గోవిందమ్మ తన భర్త మునివేలు పై కిరోసిన్ పోసి నిప్పంటించిందని మునివేలుని చికిత్స నిమిత్తం షోలింగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినామని, అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం అరుక్కుంబాడి లోని వేలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నామని చెప్పినాడు. అంతట అతని అమ్మ మల్లికా అరుక్కుంబాడి లోని వేలూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి చూడగా ముని వేలు శరీరమంతా కాలిన గాయాలై చికిత్స పొందుతూ ఉండినాడు. మునివేలు ని వారి అమ్మ ఏమైనది అని అడుగగా మునివేలు తేదీ 24-10-2017 సాయంత్రం తన భార్య గోవిందమ్మా వాళ్ళ అమ్మ వాళ్ళ ఇంటి వద్ద నుండి వచ్చి ఇంటిపనులు చేసుకుంటూ అన్నం, కాకర కాయ పులుసు చేసి. ఆమె భర్త ముని వేలు కు పెట్టినది సదరు అన్నం తిన్న తరువాత మునివేలు కు మత్తు ఎక్కువగా వుండి అందుకు తన భార్య గోవిందమ్మా తో నన్నేమైనా చేయడానికి అన్నంలో ఏదైనా కలిపినావా అని తన భార్య ను అడుగి తనతో గొడవపడి మంచం మీద పడుకున్నాడు. ఆ తరువాత రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో ఏదో శబ్దం వినిపించి లేచి చూడగా ముని వేలు భార్య గోవిందమ్మా ఇంటిలో వుండిన కిరోసిన్ ను ఇంటిచుట్టు కట్టివుండిన చీర తార్పాల్ లపై చల్లుతూ వుండినది. చివర్లో మిగిలిన మొత్తం ముని వేలు పై పోసి తను ఇంటి బయట కు వెళ్ళి తను అప్పటికే సిద్దంగా ఒక కర్ర ఒక చివర గుడ్డతో చుట్టి వుండిన దానికి నిప్పు అంటించి దానితో దూరం నుండి ఇంటి చుట్టూ పోసిన కిరోసిన్ కు అంటించింది. వెంటనే సదరు మంట వ్యాపించి ముని వేలు కు అంటుకున్నది. అంతట ముని వేలు ఇంటి ముందు వున్న నీటి క్యానులో నుండి నీటితో మంటను ఆర్పు కొనుటకు బయటకు వెళ్ళుటకు ప్రయత్నించగా తన భార్య పెద్ద కర్రతో ముని వేలు ను ఇంటినుండి రాకుండా అడ్డుకున్నది. దాంతో ముని వేలు ఇంటి వెనుక వైపు పొలాల్లో పరిగెత్తుకొని వెళ్ళగా తన భార్య ముని వేలు ను కట్టేతీసుకొని వెనుకనుండి కొట్టినది. ముని వేలు వేసుకున్న డ్రాయర్ పై మంటలు వస్తూ వుండినందున దాన్ని తీసేసి బిత్తలగా పోల్లాల్లో పరిగెత్తుకొంటూ వెళ్ళి కొండ కాలువలో ప్రవహిస్తున్న నీటితో మంటను అర్పుకొని గ్రామంలో కి పరిగెత్తుకొంటూ వెళ్ళగా తన అరుపులు విని గ్రామస్తులు రాణి, ఆమె భర్త దయాలన్, రామూర్తి లు బయటకు వచ్చి విచారిచాగా వారికి జరిగినది తెలపడంతో వారు గ్రామస్తులందరికీ చెప్పగా మురుగేష్ రెడ్డి కుప్పారెడ్డి మరియు మురుగన్ లు ముని వేలు ను చికిత్స నిమిత్తం కారులో షోలింగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం అరుక్కుంబాడి లోని ఆసుపత్రికి తరలించినారు. అక్కడి డాక్టర్ల సలహామేరకు ముని వేలు ని మెరుగైన చికిత్స నిమిత్తం చెన్నై లోని కీల్పాకం మెడికల్ కాలేజి ఆసుపత్రికి తరలించినారు. అక్కడ చికిత్స పొందుతూ చికిత్స నుండి కోలుకోలేక ముని వేలు తేదీ 25-10-2017 వ తేదీ రాత్రి 7.45 గంటలకు చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించినారు. అని తెలుసు కొని ముని వేలు ను తన అక్రమ సంబందాలకు అడ్డ తగులు తున్నాడన్న నెపంతో గోవిందమ్మా తన భర్త ముని వేలు ను అతి కిరాతకంగా చంపినది.. సదరు కేసు ను ఎనిమిదివ అడిషనల్ జిల్లా జడ్జి సుంకర శ్రీదేవి వారి బెంచ్ సెషన్స్ కేసు నంబర్. 404/2018 గా విచారించి గోవిందమ్మా తన అక్రమ సంబందాలకు తన భర్త ముని వేలు అడ్డ తగులు తున్నాడన్న నెపంతో అతి కిరాతకంగా హత్య చేసినది అని నేర నిరూపణ కావడం తో ఈ దినము తేదీ 21.10.2024 నాడు నేరస్తురాలు అయిన గోవిందమ్మా కు జీవిత ఖైదీ గా శిక్షించినది. సదరు కేసును సమర్థవంతగా విచారణ చేసి ఛార్జ్ షీట్ వేసిన యస్. చంద్ర శేఖర్ అప్పటి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, రూరల్ ఈస్ట్ సర్కిల్ పబ్లిక్ ప్రసెక్యూటర్ పి. రవీంద్రనాథ్ రెడ్డి, 8త్ అడ్మిషన్ డిస్ట్ జడ్జ్ కోర్ట్ వారిని, యస్. హనుమంతప్ప, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కర్వేటి నగరం, పాల సముద్రం యస్ ఐ, భారతి కోర్ట్ హెడ్ కాన్స్టేబుల్ ఖాదర్ బాషా వారిని చిత్తూరు జిల్లా యస్. పి. మణికంఠ చందవోలు ఐపీఎస్ వారు అభినందించినారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

**చిత్తూరు, సూర్యా వాస్తవం:** చిత్తూరు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో సోమవారం ఉదయం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను సంస్థ కార్యదర్శి వసంత వాణి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ అండర్ 14 ఫుట్బాల్ బాలికల బాలుర జట్టు, అండర్ 17 కోకో జిల్లాస్థాయి ఎంపిక జరుగుతోందన్నారు. సాయంత్రం 5 వరకు నిర్వహిస్తామన్నారు. జిల్లాస్థాయిలో ఎంపికైన వాళ్లను అండర్ 14 ఫుట్బాల్ జట్టును 25 – 27 వరకు హిందూపూర్



లో జరిగే రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని, అండర్ 17 కోకో జట్టు నవంబర్ 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు అమలాపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఏఎఫ్ కార్యదర్శి వసంత వాణి, తిరుపతి జిల్లా సెక్రెటరీ ఎస్ బాబు, సహాయక సెక్రెటరీ కృష్ణ బాబు, గిరింపేట హెచ్ఎం రమేష్ బాబు, కోకో జిల్లా కార్యదర్శి శరత్, బీడీలు లోకేష్, శారద, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**చిత్తూరు, సూర్యా వాస్తవం:** చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా అర్జీ దారుల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐ ఏ ఎస్. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, డిఆర్ఓ బి.పుల్లయ్య, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో చిరుత పులి మృతి





**యాదమరి – సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం,యాదమరి మండలం, తాళ్లమడుగు కౌండన్య అటవీ ప్రాంతంలో కొద్దిరోజుల క్రితం చిరుత పులిమృతి చెందింది. చిరుత పులి నోటిలోని పళ్ళు, పంజాలోని గోర్లు వేటగాళ్లు పీకి వేశారు. ఘటన స్థలానికి అటవీశాఖ అధికారి భరణి యాదమరి ఎస్ఐ ఈశ్వర్ యాదవ్ సోమవారం చేరుకున్నారు. **డీకంపోజైన చిరుత పులి** చిరుత పులి మృతదేహానికి తిరుపతి జూ డాక్టర్లు, స్థానిక వెటర్నరీ డాక్టర్లు పోస్టుమార్టం నిర్వహించారు. చిరుతపులి మృతికి గల కారణాలను అటవీ శాఖ అధికారులు పరిశీలిస్తున్నారు. చిరుత పులి మృతికి వేటగాళ్లు ఉచ్చ లేక రైతులు పంటపొలాలకి విద్యుత్ తీగలు అమరికతో (లేక) అనారోగ్యంతో మృతి చెందినదా అని అధికారులు పరిశీలిస్తున్నారు.

# సకాలంలో పీజీ ఆర్ఎస్ వినతుల పరిష్కారం



**చిత్తూరు – సూర్యా వాస్తవం:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీ ఆర్ఎస్) ద్వారా అందే వినతులను సకాలంలో పరిష్కరించాలని సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్ చెప్పారు. సోమవారం నగరపాలక కార్యాల యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీక రించారు. కార్యక్రమంలో భాగంగా అందే వినతులు, ఫిర్యాదులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో విచారించి పరిష్కరించాలని, పూర్తిస్థాయి విచారణ నివేదికలను సమర్పించాలన్నారు. కార్యక్రమంలో మొత్తం ఇంజనీరింగ్ -4, టీపీవో -1, రెవెన్యూ -1, అకౌంట్స్ -1 చొప్పున మొత్తం 7 వినతులు అందాయి. కార్యక్రమంలో విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ని కలిసిన పండ్ల పరిశ్రమల సమాఖ్య నాయకులు



**చిత్తూరు, సూర్యా వాస్తవం:** సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో చిత్తూరు జిల్లా పండ్ల పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మరియు జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరిలను కలవడం జరిగింది. ఇందులో ప్రధానంగా జిల్లా పండ్ల పరిశ్రమలో ఎదురవుతున్నటువంటి సమస్యలు మరియు రాబోయే సీజన్ లో ఎటువంటి చర్యలు తీసుకుంటే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది అని అంశాల పైన చర్చించడం జరిగినది. అదేవిధంగా చిత్తూరులో కంటైనర్ డిపో ఏర్పాటు చేయడం మరియు బ్యాంకర్ సరసమైనటువంటి ధరలో వడ్డీని ఇప్పించే విధంగా చేయాలని కూడా చర్చించడం జరిగినది ఇదే అంశం పైన కలెక్టర్ స్పందిస్తూ మరొకసారి సమావేశమై ప్రభుత్వానికి కూడా నివేదిక అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం

బంగారుపాళ్యం, సూర్య వాస్తవం: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం టేకుమంద గ్రామంలో కే.వెంకటాచలం వయస్సు 57 సంవత్సరాలు (తండ్రి) కృష్ణప్ప ఇంటి వద్ద 75 ప్యాకెట్లు 90 ఎం.ఎల్ టెట్రా ప్యాకెట్స్ ఒరిజినల్ చాయిస్ మద్యం అమ్మడానికి ప్రయత్నిస్తుండగా ఇతనని బంగారుపాళ్యం ఏఎస్ఐ రామచంద్రారెడ్డి అరెస్టు చేశారు. ఈ కేసులోని ముద్దాయి కే వెంకటాచలం ను సిఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడమైనది. దీని విలువ సుమారు 3 వేల రూపాయలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కార్యక్రమంలో సిఐ శ్రీనివాసులు, ఏఎస్ఐ రామచంద్రారెడ్డి, కానిస్టేబుల్స్ అస్గర్, రమేష్, హొంగార్డు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీలకు న్యాయం జరిగేలా చూడండి

**- ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్**



**అనంతపురం క్రైం, సూర్య వాస్తవం:** అనంతపురం నగరపాలక సంస్థ పనిచేస్తున్న ఎస్సీ ఉద్యోగస్తులకు అన్ని విద్యా అర్హతలు ఉన్నప్పటికీ పదోన్నతుల విషయములో ఆర్ఓ,ఆర్ఐలు నియమించుటలో అన్యాయం జరుగుతుందనీ... ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక ఉద్యోగి ఒక తమ క్యాడర్లో కనీసం మూడు సంవత్సరాలు మాత్రమే పనిచేయాలి అయితే ఆ నియమంలో ఆర్ఓ, ఆర్ఏలకు కొందరు ఆరు సంవత్సరాలు పైబడి అక్కడే స్థిరంగా పనిచేస్తున్నారనీ ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతోంది ఇదే సమయంలో విద్యార్హతలు ఉన్న ఎస్సీ ఉద్యోగులకు అవకాశం కల్పించాలని కోరుతూ ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు కలెక్టర్ ఆఫీస్ లో గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సి తిరుపాల్, అధ్యక్షులు ఎం అజయ్ బాబు, ఉపాధ్యక్షులు కేఆర్ సురేష్ వెంకట నరసయ్య ఓబులేసు రామంజి శివ, తదితరులు పాల్గొన్నారు .

## హరిద్వార్‌లో జరిగే జాతీయస్థాయి గ్రాప్లింగ్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



**హిందూపురం టౌన్, సూర్య వాస్తవం:** నవంబర్ 18 నుంచి 20 వరకు ఉత్తరాఖండ్ హరిద్వార్ లో జరిగే జాతీయస్థాయి గ్రాప్లింగ్ పోటీలకు హిందూపురం పట్టణంలోని గ్రాప్లింగ్ ఇన్స్ట్రక్టర్ ఎం చరణ్ రాజ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన హితేష్ శ్రీ చరణ్ సయ్యద్ యాహియా నందకిషోర్ అర్షద్ కె ఎం ఉసామా ఖాన్ కిషన్ సింగ్ రాజ్ పుత్ అనే 8 మంది విద్యార్థులు ఎంపికయ్యారని రెస్లింగ్ కోచ్ లు ఆర్కే రమేష్ ఎం చరణ్ రాజు రెఫరీ ఉసామా ఖాన్ తెలిపారు ఈ ఎంపిక పట్ల హిందూపురం పట్టణ ప్రముఖులు గ్రాప్లింగ్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## మాజీ సర్పంచ్ కు నివాళులర్పించిన యువ నాయకులు అనిల్ గౌడ్



**పామిడి, సూర్య వాస్తవం:** మండలం పరిధిలోనీ నాగసముద్రం గ్రామం టీడీపీ మాజీ సర్పంచ్ ఓబుళప్ప మృతి చెందడం జరిగింది. ఈ మరణ వార్త తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, గుంతకల్లు మాజీ శాసనసభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్, ఆదేశాలు మేరకు వెంటనే యువ నాయకులు ఆర్. అనిల్ గౌడ్ నాగసముద్రంలోని మృతుడు నివాసనికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి,శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాగసముద్రం గ్రామం టీడీపీ శ్రేణులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.

## రోగికి ఆర్థిక సాయం..

**అనంతపురం, సూర్య వాస్తవం :** అనంతపురం నగర వాసికి బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ కావడంతో కాలు, చేయి చచ్చుబడ్డాయి వారి కుటుంబం పేదరికంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు చూస్తున్న విషయం తెలుసుకొని శనివారం పద్మశాలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మి నరసింహులు 3000 రూపాయలు రమేష్ కు అందించారు.ఎన్టీఆర్ ఆరోగ్య సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఏ సహాయం కోసం అయిన కూటమి ప్రభుత్వం సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. జానపటి సత్యనారాయణ,దేవరకొండ నరసింహులు కలిసి చెరో ఐదువందల రూపాయలు అందజేశారు. వీరితో పాటు చంద్రన్న టైలర్ యూనియన్ నగర అధ్యక్షుడు ముత్యాలు పరామర్శించారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

# అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఐఏఎస్**





**అనంతపురం బ్యూరో, సూర్య వాస్తవం:** అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఐఏఎస్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ రామకృష్ణరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 363 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా నాణ్యతగా పరిష్కరించడంపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన చేసి లబ్ధిదారుని సంప్రదించి నాణ్యత కలిగిన పరిష్కారం చూపించడం అధికారుల బాధ్యత అన్నారు. గడువులోపు ఎలాంటి పెండింగ్ ఉంచకుండా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలోని యల్లనూరు ఇసుక రీచ్ 16వ తేదీన మొదలు పెట్టాల్సి ఉన్న మొదలుపెట్టలేదని, వెంటనే మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని మైన్స్ డిడిని ఆదేశించారు. అలాగే రచ్చుమర్రి ఇసుక రీచ్ కూడా పని చేయించేలా చూడాలన్నారు. పిఎసిఎస్ కంప్యూటరైజేషన్ ప్రక్రియ ను అక్టోబర్ 31వ తేదీ నాటికి కచ్చితంగా పూర్తి చేయాలని డిసిసిబి సీఈవోని ఆదేశించారు. అన్ని శాఖలు 100 శాతం ఈ ఆఫీస్ లో ఫైల్ లు పంపించాలన్నారు. దిశ సమావేశానికి సంబంధించి అన్ని శాఖల జిల్లా అధికారులు వారి పరిధిలోని కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వివరాలను సిద్ధం చేసి ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పీ సీఈఓ వెంకటసుబ్బయ్య, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, డీఎంహెచ్వో డా.ఈబీ దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డా.వెంకటేశ్వరరావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డివిఈఓ వెంకటరమణ నాయక్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిటిసి వీర్రాజు, సిపిఓ అశోక్ కుమార్, ఎల్ డి ఎం నరసింగరావు, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు, పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలిని హత్య చేసిన వ్యక్తికి యావజ్జీవ కారగారశిక్ష






అనంతపురం క్రైం, సూర్య వాస్తవం: 2018 సంవత్సరంలో జరిగిన మహిళ హత్య కేసులో కంబదూరు మండలం, కదిరి దేవరపల్లి గ్రామానికి చెందిన రుద్రేష్ యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, రూ.25 వేలు జరిమానా విధించారు. ఈమేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ. శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. కేసు పూర్వాపరాల్లోకి వెళితే... రుద్రేష్ ఎం.ఏ ఇంగ్లీష్ చదివాడు. అతని భార్య పార్వతి కూడా బీఈడీ చదివింది. ఇద్దరూ కళ్యాణదుర్గంలో ట్యూషన్స్ చెప్పుకుంటూ వచ్చే ఆదాయంతో జీవనం చేస్తున్నారు. ఒక రోజు రుద్రేష్ ఫోనుకు రాంగ్ కాల్ వచ్చింది. ఆ ఫోన్ చేసింది విజయలక్ష్మి, ఆమెకూ వివాహమైంది. భర్త ఓ ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆమె కూడా టి.టి.సి చదువుతోంది. వారికి ఒకటిన్నర సంవత్సరం గల బాలుడు ఉన్నాడు. ఆ బంధాలన్నీ మరచి, రుద్రేష్ తో రాంగ్ కాల్ ద్వారా పరిచయమై, ఒకరికొకరు మాటా మాటా కలిపి, ఆ తర్వాత వాట్సాప్ లో సందేశాలు పంపుకునేవారు. కడకు వారి పరిచయం అక్రమ సంబంధం వరకు దారితీసింది. ఇక్కడే అసలు కథ మొదలైంది. ఆ తర్వాత విజయలక్ష్మి నేను భర్తను వదిలి వస్తా, నీవు నీ భార్యను వదిలి రా.. మనమిద్దరం పెళ్లి చేసుకుందాం అంటూ డిమాండ్ చేయడం జరిగింది. అశ్లీల ఫోటోలను, సందేశాలను అర్ధరాత్రి సమయాల్లో కూడా పంపుతుండడం వలన, వాటిని రుద్రేష్ భార్య చూడడం వలన వారి కుటుంబంలో తరచూ గొడవలు జరిగేవి. చివరకు రుద్రేష్ తో అతని భార్య విడిపోయే పరిస్థితి వచ్చింది. మరోవైపు విజయలక్ష్మి నీవు నీ భార్యని వదిలి రాకపోతే నీవు పంపిన వాట్సప్ మెసేజ్ లు, ఫోటోలు పోలీసులకు ఇచ్చి నీ పైన కేసు పెడతాను అని బెదిరించేది. అందువల్ల రుద్రేష్ మానసిక సంఘర్షణకు లోనై ఎలాగైనా విజయలక్ష్మిని తుదముట్టించాలని నిర్ణయించుకొన్నాడు. అంతలో సెప్టెంబర్ 4వ తేదీ 2018 వ సంవత్సరం విజయలక్ష్మి, రుద్రేష్ కు ఫోన్ చేసి, 5-9-2018 తేదీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నేను ఇంటి నుండి బయటకు వస్తున్నానని, రుద్రేష్ ను కూడా అనంతపురం కు రమ్మని చెప్పింది. రుద్రేష్ కూడా ఇదే అదనుగా భావించి ఆమె చెప్పినట్టుగా ఐదో తేదీ ఉదయం 10 గంటలకు అనంతపురం చేరుకొని, ఆ తర్వాత ఇద్దరూ కలిసి అనంతపురం నుండి రుద్రేష్ స్కూటీ లో బయలుదేరి, ఉదిరిపికొండ-శివరాంపేట గ్రామాల మధ్యలో ఒక గుట్ట వద్దకు చేరుకున్నారు. అక్కడ ఇద్దరూ చాలా సేపు మాట్లాడుకొని, విజయలక్ష్మిని చంపాలని పథకం వేసుకున్న రుద్రేష్ అక్కడ ఆమె గొంతుకు ఆమె చున్నీతోనే గట్టిగా బిగించి, ఊపిరి ఆడకుండా చేసి, ఆ తర్వాత అక్కడే ఉన్న ఒక బండ రాయి తలపై వేసి అతి కిరాతకంగా హత్య చేశాడు. ఆ తర్వాత ఆమె ఒంటిపై వున్న నగలను తీసుకొని పోయి, అదేరోజు కళ్యాణదుర్గం ముత్తూట్ ఫైనాన్స్ లో తాకట్టుపెట్టి, లక్ష రూపాయలు లోన్ తీసుకొని, అదే రోజు తన భార్య పార్వతికి బంగారు షాపులో నల్లపూసల దండకు 30,000/- రూపాయలు అడ్వాన్స్ కట్టి ఆర్డర్ ఇచ్చాడు. మరుసటి రోజు ఎల్ఈడి టీవీ కొనుక్కున్నాడు. విజయలక్ష్మి భర్త, తన భార్య స్కూలులో ఫంక్షన్ ఉందని చెప్పి పోయి, తిరిగి రాలేదని అదే రోజు అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సదరు పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు.అయితే విజయలక్ష్మి మృతదేహం రెండు రోజుల తర్వాత ఉదిరిపికొండ-శివరాంపేట గ్రామాల మధ్యలో ఒక గుట్ట దగ్గర బయటపడింది. ఆ తర్వాత తీగలాగితే డొంక కదిలింది అన్న చందంగా, విజయలక్ష్మి సెల్ ఫోన్ మరియు సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడు రుద్రేష్ ను గుర్తించి అతనిపై కూడేరు పోలీసులు క్రైం.నంబర్.93/2018 గా ఐపీసీ సెక్షన్ 302, 404 క్రింద కేసు నమోదు చేసి, అప్పటి సీఐ %ూ%. ప్రసాదరావు దర్యాప్తు చేసి చార్జి సీటు దాఖలు చేశారు. అది ఎస్. సి . 153/2021 గా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో నమోదై, ప్రాసిక్యూషన్ తరపున 15 మంది సాక్షులను విచారించగా రుద్రేష్ పై నేరం ఋజువు కావడంతో అతనికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరపున రాచమల్లు హరినాథ్ రెడ్డి వాదనలు వినిపించారు. కేసులో బలమైన సాక్ష్యాలు సేకరించి ముద్దాయికు శిక్ష పడేలా అప్పటి సీఐ ప్రసాద రావు కృషిచేశారు. కోర్టు మానిటరింగ్ సిస్టం హెడ్ కానిస్టేబుల్ . మల్లి రెడ్డి, కానిస్టేబుల్లు . రామమోహన్, .రాముడు, లైజన్ ఆఫీసర్ శ్రీనివాసులు సాక్షులను కోర్టుకు హాజరు పెట్టడంలో గట్టిగా కృషి చేశారు. నిందితుడిని సకాలంలో కోర్టులో హాజరుపెట్టిన కూడేరు యు.పి.ఎస్ సి.ఐ శివరాముడిని.... దర్యాప్తు అధికారి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ పి.జగదీష అభినందించారు.

# ఉర్దూ పాఠశాలలలోని ఉపాధ్యాయ ఖాళీలన్నింటినీ భర్తీ చేయండి



**హిందూపురం టౌన్, సూర్య వాస్తవం:** రాష్ట్రవ్యాప్తంగా ఉర్దూ మీడియం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో దాదాపు 1000 (వెయ్యి) ఉర్దూ ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయని త్వరలో నిర్వహించబోయే మెగా డీఎస్సీ ద్వారా ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె ఫైరోజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. హిందూపురం పట్టణంలోని అజీజియా మున్సిపల్ ఉన్నత పాఠశాలలో రూట ఉర్దూ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రూట రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఫైరోజ్ అహ్మద్ మాట్లాడుతూ ఉర్దూ మీడియం పాఠశాలలలో 238 ఉర్దూ లాంగ్వేజ్ టీచర్స్ ను నియమిస్తామని గత ఆరు నెలల నుండి రాష్ట్ర ఉన్నతాధికారులు చెబుతున్నప్పటికీ పాఠశాలలు ప్రారంభమై ఐదు నెలలు కావస్తున్న ఇప్పటికీ నియమించలేదని కేవలం ప్రకటనలతో కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 ఉర్దూ మీడియం సబ్జెక్టు టీచర్ల స్థానాలలో ఉర్దూ వర్ణమాల కూడా రాని ఇతర మీడియం ఉపాధ్యాయులను నియమించిన రాష్ట్ర విద్యాశాఖ అధికారుల తీరు ఆశ్చర్యం కలిగిస్తుందని వెంటనే ఆ ఉపాధ్యాయులను వెనక్కి రప్పించి ఆ స్థానాలలో ఉర్దూ విద్య వాలంటీర్లను నియమించాలన్నారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన జిల్లా సీఎంఓ మరియు ఏఏఎంఓ అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ ఉర్దూ మీడియం పాఠశాలల విద్యార్థుల అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎంఈఓ గంగప్ప అజీజియా కాంప్లెక్స్ చైర్మన్ రంగనాయకులు లెక్చరర్స్ వింగ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రషీద్, అంజుమన్ తరఖి? ఉర్దూ జిల్లా అధ్యక్షులు ముహమ్మద్ రఫీక్ రూట రాష్ట్ర కన్వీనర్ ఆరిఫ్ అమీని రూట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అతావుల్లా అబ్దుల్ వాజీద్ ఆర్థిక కార్యదర్శి అనీస్ కాన్ఫరెన్స్ కన్వీనర్ షేక్ ఖాజావలి జిల్లా నాయకులు ముస్తాక్ అహ్మద్ నూర్ షరీఫ్ షఫీఉల్లా ముహమ్మద్ అన్సర్ మహమ్మద్ ఇర్షాద్ ఇర్ఫాన్ కౌసర్ ఫజ్లే కరీం నిసారుల్లా సమీవుల్లా పెద్ద సంఖ్యలో ఉర్దూ ఉపాధ్యాయులు హాజరయ్యారు.

# పోలీసుల సేవలు మరువలేనివి

**అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్.పి అధిరాజ్ సింగ్**

**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి**



విధి నిర్వహణలో ప్రాణాలను తృణప్రాయంగా భావించి ప్రజల శ్రేయస్సుకై ప్రాణాత్యాగం చేసిన పోలీసుల సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం సమీపంలో గల జిల్లా పోలీస్ కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పెరేడ్ కమాండర్ నాగభూషణం వద్ద నుండి జిల్లా కలెక్టర్, ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం డిఎస్పీ శ్రీనివాసులు విధి నిర్వహణలో మరణించిన వారి వివరాలను అందరికీ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీసులు రక్షణ బాధ్యతలను నిర్వర్తిస్తూ ప్రాణాలను కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల శ్రేయస్సుకై ప్రాణాత్యాగం చేసిన పోలీసుల సేవలు మరువలేనివన్నారు. పోలీస్ ఉద్యోగం అన్నది ఎంతో స్ఫూర్తిదాయకమైన, గౌరవప్రదమైన అత్యంత బాధ్యతాయుతమైనదన్నారు. పగలనక, రాత్రనక, వర్షాన్ని, ఎండను లెక్కచేయకుండా కఠిన పరిస్థితుల్లో కూడా ప్రజల రక్షణ కోసం పనిచేస్తుంటారన్నారు. మహిళలపై జరిగే నేరాలతో పాటు అతి సున్నితమైన విషయాలలో కూడ చాకచక్యంగా వ్యవహరిస్తూ ఉద్యోగ బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. కుటుంబంతో చాలా తక్కువ సమయం గడుపుతూ ఉద్యోగ జీవితంలో ఎక్కువ సమయం గడపవలసి వస్తుందని... అటు కుటుంబాన్ని ఇటు ఉద్యోగాన్ని రెండింటిని బ్యాలెన్స్ చేసుకుంటూ జీవితంలో ముందుకు సాగాల్సి వుంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఎలాంటి కష్టం వచ్చినా మేమున్నామని ముందు నిలబడి విధులు నిర్వహిస్తున్న పోలీసు ఉద్యోగులందరికీ పేరుపేరునా అభినందనలు తెలిపారు. పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఘనంగా నివాళులు అర్పిస్తూ అమరవీరుల కుటుంబాలకు జిల్లా యంత్రాంగం తరఫున అండగా ఉంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగనిరతిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరము అక్టోబర్ 21 వ తేదీన పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకుం టామన్నారు. దేశ, రాష్ట్ర భద్రత కోసం రాత్రింబవళ్లు పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తారన్నారు. అమరవీరుల త్యాగాలను, సేవలను సింహావలోకనం చేసుకుంటూ సేవ యొక్క అర్ధాన్ని, పరమర్ధాన్ని గుర్తిస్తూ కొనియాడారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1959 అక్టోబరు 21 వ తేదీన భారత్ – చైనా సరిహద్దు లధఖ్లోని హాట్ స్ప్రింగ్ వద్ద పహారాలో ఉన్నటువంటి 10 మంది సి.ఆర్.పి.ఎఫ్ జవానులపై చైనా చొరబాటుదారులు దాడి చేయగా ధైర్యసహసాలతో వారిపై ప్రతి దాడి చేస్తూ తమ చివరి రక్తపుబొట్టు వరకు పోరాడి వీరమరణం పొందారన్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం విధినిర్వహణలో మరణించిన పోలీసువారి జ్ఞాపకార్థం అక్టోబర్ 21వ తేదిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటున్నా మన్నారు. ఒకరి కోసం చేసే త్యాగం ఉన్నతమైనదైతే ప్రజారక్షణ కోసం చేసే త్యాగం మహోన్నతమైన దన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధినిర్వహణలో పోలీసుల వీరమరణాల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూనే వుందని ఎస్పీ వివరించారు.

పోలీసు అమరవీరులను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకుంటూ అమరవీరుల కుటుంబాలకు అండదండగా ఉండాలన్నారు. సిబ్బంది సంక్షేమానికి సంబంధించి ఆరోగ్య–భద్రత, పోలీసు జీతాల ప్యాకేజీ, పోలీసు భద్రత రుణం, భద్రత వివాహ రుణం, భద్రత గృహ రుణం లాంటి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పి తెలిపారు. పోలీస్ సిబ్బంది ఐక్యత కోసం శిక్షణ, క్రీడా పోటీలు, భదఖానా మొదలగు వాటిని ఎప్పటికప్పుడు జరిపించడం జరుగుతుందన్నారు. పోలీస్ సిబ్బంది ఎవరైనా చనిపోతే వారి కుటుంబ సభ్యులకు అంత్యక్రియలకొరకు 25,000/–రూపాయలు ఇవ్వటం జరుగుతుందన్నారు. అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీసులు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తూ అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఘనంగా జోహార్లు అర్పిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక సద్ధ తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం – (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ ఎ. పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సియం కార్యాలయం నుండి వచ్చిన ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఫిర్యాదులకు సంబంధించి సరియైన ఎండార్స్మెంట్ ఇవ్వడం లేదని 72 గంటలకు మించి ఒక్క గ్రీవెన్స్ కూడ పెండింగులో ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. రీఓపెన్ అయిన




ఫిర్యాదులు, సరైన ఎండార్స్ చేయని అధికారులకు మెమోలు జారీ చేయాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదు ఏదేని శాఖకు సంబంధించినది కాకపోతే సంబంధిత శాఖకు తక్షణమే ఫార్వర్డ్ చేయాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు, 48 గంటలు, 72 గంటలలో పెండింగ్లో ఉన్న 46 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏపీ సేవా సర్వీసులకు సంబంధించి 1337 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వెంటనే క్లియర్ చేయాలన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు**

1)అవుకు మండలం ఎనకండ్ల గ్రామం నివాసి ఎం రామయ్య సర్వేనెంబర్ 492లో మా నాన్నగారి పేరిట ఉన్న ఎకరా పొలం గత 13 సంవత్సరాల నుండి మా తమ్ముడు అనుభవిస్తున్నాడని సంబంధిత పొలాన్ని ఇద్దరు అన్నదమ్ములకు పంచాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. 2) గడివేముల మండలం గడిగిరెవుల గ్రామ ప్రజలు ప్రమాదకరంగా శిథిలావస్థలో ఉన్న నీళ్ల ట్యాంక్ ని కూల్చివేసేందుకు చర్యలు తీసుకోవాలనివ్కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 211 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు విభిన్న ప్రతిభావంతులైన ప్రత్యేక అవసరాలు గల ఐదు మంది బదిరులకు టచ్ స్క్రీన్ ఫోన్ లను, ఒకరికి లాప్టాప్ ను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అందజేశారు.

# అక్షరాస్యులుగా తీర్చిదిద్దే సర్వే ప్రక్రియను పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి అక్టోబర్ 21:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకం కింద వయోజన నిరక్షరా స్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే సర్వే ప్రక్రియను ఈనెల 24వ తేదీలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో ఉల్లాస్ కార్యక్రమంపై జిల్లాస్థాయి కమిటీ కన్వర్జెన్స్ సమావేశం జరిగింది. వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, డిఇఓ సుధాకర్ రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి జిల్లా పంచాయతీ అధికారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉల్లాస్ పథకం కింద వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిచ్చేందుకు చేపట్టిన సర్వే ప్రక్రియ ఈనెల 24 తేదీలోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది నిర్దేశించిన 26,784 మంది నిరక్షరాస్యులను గుర్తించి ఉల్లాస్ యాప్ లో అప్లోడ్ చేయడంతో పాటు సంబంధిత నిరక్షరాస్యులకు ఉచిత విద్యాబోధన అందించేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద టీచర్లను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఐదేళ్ల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, సామాజిక కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం డిఆర్డిఏ, ఐసిడిఎస్, విద్యాశాఖ, పంచాయత్ రాజ్ శాఖల సమన్వయంతో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

## తల్లి గుండె ఆగింది..

# పిల్లలు అనాథలయ్యారు



**పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):** పిల్లల చిన్న తనంలోనే భర్త చనిపోతే... వారికి అన్నీ తానై జీవనం సాగిస్తోంది. ఆమె గుండె ఆగిపోవడంతో.. ఆ పసివాళ్లు దిక్కులేని వారయ్యారు. ఈ విషాద సంఘటన కర్నూలు జిల్లా పత్తికొండ మండలం చందోలి గ్రామానికి చెందిన తుప్పటి లక్ష్మి (33) కూలీగా జీవనం సాగిస్తోంది. ఆమెకు ముగ్గురు సంతానం. భర్త అంజయ్య రెండేళ్ల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. తల్లితండ్రి అన్నీ తానై కూలి చేసి వారిని పోషిస్తోంది. ఆదివారం మధ్యాహ్నం తుప్పటి లక్ష్మి హఠాత్తుగా గుండెపోటుతో మరణించింది. దీంతో ఆమె ముగ్గురు పిల్లలు జయశ్రీ (13), అంకిత (10), ఉషశ్రీ (5) అనాథలయ్యారు. ఆ పిల్లలను చూసుకోవడానికి అన్నదమ్ములు గాని అక్క చెల్లెలు గాని ఎవరు లేని అనాథలుగా మిగిలారు కావున ఎవరైనా దాతలు గాని ప్రభుత్వం పిల్లలను అదుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

డోన్ (సూర్య వాస్తవం): డోన్ మండలం ప్రజలకు మంగళవారం రోజున డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడానికి గౌరవ డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి విచ్చేయుచున్నారు, కావున డోన్ మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా టీడీపీ మరియు జనసేన మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు అందరు ఉపయోగంఇంచు కోవలనని కార్యకర్తల నందు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.



# టిడిపి నాయకులు రామిరెడ్డిని పరామర్శించిన ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి:** గత కొన్ని రోజుల క్రితం బైపాస్ సర్జరీ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నంద్యాల పట్టణానికి చెందిన 18 వ వార్డు టీడీపి నాయకులు రాంపల్లె రామిరెడ్డిని సోమవారం కాలనీ లోని నివాసమునకు వెళ్లి నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పరామర్శించారు. నంద్యాల మాజీ కౌన్సిలర్లు కృపాకర్ , దస్తగిరి , తోటరామయ్య , వెంకటేశ్వర్లు , పృథ్వీరాజ్ యాదవ్ , చలపతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా చదరంగం జట్టు ఎంపిక




**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి :** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో క్రాంతి నగర్ లోని శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నంద్యాల జిల్లా రాపిడ్, బ్లిట్జ్ విభాగాలలో నిర్వహించిన చదరంగం జట్ల ఎంపిక పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు,పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గెలిచినవారు తిరిగి గెలవడం కోసం, ఓటమి చెందిన వారు తదుపరి పోటీలలో విజేతలుగా నిలవడం కోసం క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన అవసరం అన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విజేతలుగా నిలిచి నంద్యాల కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, వైద్యులు డాక్టర్ నేట్ల మహేశ్వర రెడ్డి, పాలిటెక్నిక్ కాలేజీ అధ్యాపకులు రవి శంకర్, వ్యాయామ ఉపాధ్యాయులు ఓబులేసు, తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు. రాపిడ్ విభాగంలో నంద్యాలకు చెందిన యు.హర్షవర్ధనాచారి మొదటి స్థానం,ఆళ్లగడ్డ కు చెందిన యం.యుగంధర్ రెండవ స్థానం, బ్లిట్జ్ విభాగం మొదటి స్థానం నంద్యాలకు చెందిన జి.శాలిమ్ మణి కుమార్, హర్షవర్ధనాచారి రెండవ స్థానం సాధించి నంద్యాల జిల్లా తరఫున రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించారు.

# 1026 పనులను జనవరి 15లోగా పూర్తి చేయండి



**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి:** పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలలో శంకుస్థాపన చేసిన 1026 పనులను వచ్చే ఏడాది జనవరి 15లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటనరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు, పల్లె పండగ– పంచాయతీ వారోత్సవాలు, స్వీప్, ఈ ఆఫీస్, రెవెన్యూ సదస్సులు, 200వందల రోజుల కార్యచరణ ప్రణాళిక, కోర్టు కేసులకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, డిఆర్వో ఏ పద్మజ, స్పెషల్ డిప్యూటీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలలో జిల్లా వ్యాప్తంగా సీసీ రోడ్లు, బీటి రోడ్లు, డ్రైన్లకు సంబంధించి 1026 పనులకు శంకుస్థాపన చేశామని వచ్చే ఏడాది జనవరి 15లోగా పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో మాట ఇచ్చామని ఈ మేరకు పనులు ప్రారంభించి పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి 368 మంది వెండర్స్ రిజిస్ట్రేషన్ పూర్తయిందని మిగిలిన వెండర్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను మంగళవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేస్తున్నామని షెడ్యూల్ ప్రకారం ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళిక రూపొందించుకోవాలని మండల తాసిల్దార్లను, ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా చదవాలన్నారు. వెబ్ ల్యాండ్ ప్రకారం కాకుండా సాగులో ఉన్న వ్యక్తుల పేర్లు మాత్రమే ఓటర్ల జాబితాలో పొందుపరచాలన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో 122 కార్యాలయాలు ఉన్నాయని కార్యాలయపు దస్త్రాలన్నీ ఈ ఆఫీస్ ద్వారానే రావాలని వచ్చిన ఫైలన్నింటిని ఒకటి, రెండు రోజులలో క్లియర్ చేస్తున్నప్పటికి ఈ ఆఫీస్ ద్వారా పంపడానికి ఇబ్బంది ఏంటని కలెక్టర్ ప్రశ్నించారు. తానూ ఆమోదం తెలిపిన ఫైళ్ళకు సంబంధించి ప్రొసీడింగ్ ఉత్తర్వులు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఉత్తర్వులు జారీ చేయడం ఆలస్యం అయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని ఆమె తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల సౌలభ్యం కొరకు ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు జిల్లా అధికారులు విరాళాలుగా ఇచ్చినప్పటికీ సంబంధిత మెటీరియల్ ను సంక్షేమ వసతి గృహాల్లో ఏర్పాటు చేయడంలో సాంఘిక, బిసి, గిరిజన సంక్షేమ అధికారులు విఫలం కావడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ మంగళవారం సాయంత్రంలోగా సంబంధిత మెటీరియల్ ఫిక్స్ చేసినట్టు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర పండుగలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఆహ్వానాలు ప్రోటోకాల్ ప్రకారం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసుకొని వచ్చే సోమవారంలోగా రిజిస్ట్రేషన్ అయిపోవడంతో పాటు బైలాస్ సంబంధిత వివరాలన్నీ నివేదించాలని జిల్లా రిజిస్టార్ ను కలెక్టర్ ఆదేశించారు.కోర్టు కేసులకు సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ నమోదు చేయడంతో పాటు లీగల్ అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆమె సూచించారు. రెవెన్యూ శాఖలో 35, ఇతర శాఖలకు సంబంధించి 123 కంటెంప్ట్ కేసులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. మధ్యంతర, తుది ఉత్తర్వులు అమలు చేయకపోతే కంటెంప్ట్ కేసులు నమోదయితాయని కలెక్టర్ తెలిపారు. 17 సంవత్సరాల నిండిన యువతను కూడా ఓటర్ల జాబితాలో నమోదుకు సంబంధించి స్వీప్ కార్యక్రమాలు ముమ్మరం చేయాలన్నారు. వచ్చే నెల 13వ తేదీ వరకు సమయం ఉందని అన్ని విద్యాసంస్థలోని యువతను ఓటర్ల జాబితాలో చేర్చేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. 200 రోజుల కార్యచరణ ప్రణాళికలో రూపొందించిన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టలాన్నారు. ఉపాధి హామీ కింద 850 గోకుల షెడ్లకు గాను 129 గోకుల షెడ్లకు మాత్రమే పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేశామని మిగిలిన వాటికి సంబంధించి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు.

## నగరపాలక మున్సిపల్ అధికారులారా

# కార్మికుల సమస్యలు మీకు పట్టావా..?



**అనంతపురం సూర్య వాస్తవం:** అనంతపురం నగరపాలక మున్సిపల్ అధికారులారా కార్మికుల సమస్యలు మీకు పట్టావాఅని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాజేష్ గౌడ్ అధికారులపై మండిపడ్డారు..సోమవారం అనంతపురం నగరపాలక కార్యాలయం ఎదుట సుమారు రెండు గంటలపాటు ధర్నా చేపట్టారు..పనిముట్లు ఇవ్వకుండా పనిచేయమంటున్న అధికారులు సిగ్గుపడాలి. పారిశుద్ధ కార్మికులకు, ఇంజనీరింగ్ వర్కర్లకు పనిముట్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు.స్కూల్ స్వీపర్లు వాచ్మెన్లు పెండింగ్ లో ఉన్న 5నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలన్నారు..ఫుల్ టైం కంటెంట్ వర్కర్స్ గా తీసుకోని జీతాలు హెచ్‌ఎం అకౌంట్ లో కాకుండా నేరుగా పనిచేసే కార్మికుల ఖాతాల్లో పడేలా చర్యలు తీసుకోవాలన్నారు.. పెండింగ్ లో ఉన్న ఈఎస్ఐ,పిఎఫ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. అధికారుల ఒత్తిడి తగ్గించి ఇంజనీరింగ్ వర్కర్లకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు..అనంతరం కమిషనర్ అందుబాటులో లేకపోతే, మేయర్ వసింకి కార్మికుల సమస్యలను వివరించి పరిష్కరించాలన్నారు..భవిష్యత్తులో విడతలవారీగా పెద్ద ఎత్తున మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జి చిరంజీవి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి వి.కే కృష్ణుడు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నాగరాజ్, నాగేంద్రబాబు, శివకృష్ణ, రఫీ, రామాంజనేయులు, ప్రసాద్, నాయుడు, దేవమ్మ, ఎర్రప్ప, హసేన్, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా మారిన వీధులు పడకేసిన పారిశుధ్యం





**నల్లచెరువు, సూర్య వాస్తవం:** మండల కేంద్రంలో పలు వీధులు అద్వానంగా తయారయ్యాయి. చిన్న చినుకు పడితే వీధులు మొత్తం చెరువులను తలపిస్తున్నాయి.వర్షపు నీరు, మురికి నీరు ఎక్కడివక్కడ నిల్వ ఉండిపోతున్నాయి.దీని కారణంగా పారిశుద్ధ్యం పడకేసింది.ఏళ్లు గడుస్తున్న అధికారులు,ప్రజా ప్రతినిధులు,పార్టీలు మారిన మండలంలో పలు వీధులు అభివృద్ధికి మాత్రం నోచుకోలేదు. ఇప్పటివరకు వీధి దీపాలు,రోడ్లు పరిస్థితి పట్టించుకునే నాధుడే లేడని పలు కాలనీవాసులు పేర్కొంటున్నారు.సరైన రోడ్లు,మురికి కాలువలు లేకపోవడంతో వర్షపునీరు,మురికి నీరు ఎక్కడివక్కడ నిలిచిపోయి వీధులలోని ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారు.మండల కేంద్రంలోని పంచాయతీ వీధి,ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వీధి,ఈద్గా వీధి పరిస్థితి మరి అద్వానంగా తయారయింది.రోడ్డు లేకపోవడంతో బలమైన వర్షం పడితే నీరు నిల్వ ఉండిపోవడమే కాకుండా ఇళ్లల్లోకి వెళ్లి నష్టం చేకూర్చిన సంఘటనలు కూడా లేకపోలేదు.చిన్న చినుకు పడితే రోడ్డు మొత్తం ఇత్తడి చిత్తడిగా తయారయ్యి ఇంటి నుండి బయటకు వెళ్లాలన్న బయట నుండి ఇంట్లోకి వెళ్లాలన్న తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వీధుల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షం పడితే చిన్న పిల్లలను స్కూలుకు పంపడానికి కూడా దారి లేక పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావని వాపోతున్నారు. నీరు నిల్వ ఉండిపోవడంతో చిక్కటిగా మారి అనేక రోగాల బారిన పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు.రాత్రి సమయాల్లో సరైన రోడ్లు, విధి దీపాలు లేకపోవడంతో విషపురుగులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంతో కూడా ఈ వీధుల దుస్థితి మారకపోవడం అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్షంగా నిలుస్తున్నాయి.రోడ్ల కోసం గ్రామసభలలో సమర్పించిన అర్జీలు ఏమైనట్లుని వీధి ప్రజలు ప్రశ్నిస్తున్నారు.రాజకీయ నాయకులు తమ పలుకుబడిని ఉపయోగించుకొని వారి నివాసాల ప్రాంతాలకు మాత్రం రోడ్లు,వీధి దీపాలు, సకల సౌకర్యాలను ఏర్పరచుకుంటారు కానీ సమస్యలు ఉన్న చోటు మాత్రం పట్టించుకోవడంలేదని వాపోతున్నారు.గత ప్రభుత్వంలో కూడా నాయకులు తమకు అనుకూలంగా ఉన్న వీధులకు మాత్రం రోడ్లు వీధి దీపాలను వేయించాలని మిగతా వాటిని వదిలేసారని పేర్కొంటున్నారు.ఎన్నికల సమయంలో వారు వీరు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరి దగ్గరికి వచ్చి ఓట్లు అడుగుతారుగాని సమస్యలను మాత్రం పరిష్కరించరని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తమ గోడును పట్టించుకోవాలని కోరుతున్నారు.

# దోమ కాటు వల్ల మలేరియా డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు



**గుమ్మగట్ట, సూర్య వాస్తవం:** దోమ కాటు వల్ల మలేరియా డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల వాటి నుండి రక్షణ పొందవచ్చునని గుమ్మగట్ట ప్రాథమిక ఆరోగ్య ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రమేష్ , మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలియజేశారు. గుమ్మగట్ట లోని ఎం జె పి స్కూల్ లో విద్యార్థులకు దోమ కాటు వల్ల వచ్చే జబ్బులు వాటి నివారణ చర్యలు ఏ విధంగా తీసుకోవాలో తెలియజేయడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిలువ నీటిలోనే దోమలు గుడ్లు పెడతాయని, వారానికి ఒకసారి ఇంటి పరిసరాలలోని తొట్టెలు ,డ్రమ్ములు శుభ్రం చేసుకోవాలని తెలియజేశారు. డెంగ్యూ వ్యాధికి ఖచ్చితమైన మందులు కానీ, టీకా కానీ లేవు దోమల నివారణ ఒక్కటే మార్గమని ,దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ , మెదడు వాపు వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపిస్తాయని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ లోతట్టు ప్రాంతాలు లేకుండా చూదాలని, మురికి నీటి నిల్వలు, మురికి కాలువలలో వారానికి ఒకసారి వేస్ట్ ఆయిల్ వేయాలనీ, వాడుకలో లేని కంటైనర్ లను బోర్లించి ఉంచాలని ,ఇంటి కిటికీలకు, తలుపులు దగ్గర, లెట్రిన్ వెంట్ పైపుకు మెష్ వైర్ ఏర్పాటు చేసుకోవాలనీ, జ్వరం వచ్చిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రం నకు వెళ్లి పరీక్ష లు చేయించుకోవాలని సూచించారు. తదనంతరము బి సి హాస్టల్ ను విజిట్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సీ ఎచ్ ఓ మురళీ ధర్, ప్రిన్సిపాల్ శ్రీదేవి, హెల్త్ సూపర్ వైజర్ ఆది బయమ్మ, ఏ ఎన్ ఎం సువర్ణ,హెల్త్ అసిస్టెంట్ మునీర్, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల కలయికకు అనుహ్య స్పందన



నార్పల సూర్య వాస్తవం: నార్పల ప్రభుత్వ బాలుర వసతి గృహ పూర్వ విద్యార్థుల ప్రథమ వార్షికోత్సవం బొమ్మలాటపల్లి ఎర్రితాత స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. 19 75 నుంచి 1995 వరకు నార్పల లోనే బాలుర వసతి గృహంలో విద్యనభ్యసించిన వారంతా ఒకచోటికి చేరడంతో అనుహ్య స్పందన లభించింది. పూర్వ విద్యార్థులంతా కలసి ఆనాడు తాము చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను, చిలిపి పనులను గుర్తుకు తెచ్చుకొని నెమరు వేసుకున్నారు. చదువుకోవడం కారణంగానే తామంతా ప్రస్తుతం వివిధ హోదాల్లో ఉన్నామని గుర్తు చేసుకున్నారు. చదువు ప్రాముఖ్యతను నేటి విద్యార్థులకు యువతకు తెలియజేద్దామని నిర్ణయించుకున్నారు. ఒకరికొకరు తమ యొక్క క్షేమాలను తెలుసుకున్నారు. విద్య వైద్యానికి సంబంధించి తమ వసతి గృహంలో చదివిన వారికి ఆర్థిక సహాయం అందించడంతోపాటు వారి పిల్లల విద్య అభ్యున్నతి కోసం కూడా కృషి చేస్తామని తీర్మానించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు బిసి. శివయ్య, కవిత దంపతుల కుమార్తె బిసి హాసిని నృత్యం సభికులను అలరింప చేస్తూ ఆకట్టుకున్నది. చిరుప్రాయంలోనే నృత్య ప్రదర్శనలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ రాణిగా రాణించడం విశేషం. నృత్య ప్రదర్శన చాలా చక్కగా చేయడము అభినందనీయమని. ఆమెను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. అదేవిధంగా పదవీ విరమణ పొందిన బ్యాంకు ఉద్యోగి బూసి రామాంజనేయులు నాగలక్ష్మి దంపుతులను పూర్వ విద్యార్థులతోపాటు బంధువులు కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు.
కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లక్ష్మయ్య స్వామి, వెంకటరాముడు, గూగుడు కుళ్లాయప్ప, శివయ్య, సంజప్ప, వెంకటప్ప, సుంకులయ్య, పెద్దన్న, లక్ష్మీనారాయణ నాగేష్, ఎల్లుట్ల శ్రీరాములు, రంగధాముడు, అంకన్న, హరినాద్, నాగభూషణం, పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు

# విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగింపు




**నార్పల, సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన నార్పల లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలుకు సంబంధించిన విద్యుత్ కనెక్షన్ తీసుకున్న వాటికి జిల్లా విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. మండలంలో 95 కనెక్షన్లు ఎంపిక చేశారని ప్రస్తుతం వాటన్నిటిని కూడా ఎంపిక చేసిన విద్యుత్ సిబ్బంది గత నాలుగు రోజుల నుంచి బిగిస్తున్నారు. ఈ స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ శాఖకు సకాలంలో విద్యుత్ వాడకానికి సంబంధించిన నగదు చేరుతుందన్నారు. తొందరలోనే కమర్షియల్ విభాగంలో కూడా స్మార్ట్ మీటర్లు బిగించడానికి రాష్ట్ర ఉన్నతాధికారులతో పాటు జిల్లా ఉన్నతాధికారులు కూడా వీటి పట్ల పూర్తి సుముఖంగా ఉన్నట్లు వారు తెలిపారు. గతంలో మాదిరి విద్యుత్ బకాయిలు పడితే ఇబ్బందులు పడే అవకాశాలు లేకోకుండా విద్యుత్ శాఖ త్వరితగతిన ఆదాయాన్ని పెంచుకునే మార్గానికి ఈ స్మార్ట్ మీటర్లతో సుమగమైనట్లు తెలియ వచ్చింది. ఒక స్మార్ట్ మీటర్ బిగించినప్పుడు ఆ ఇంటి వాడకానికి సంబంధించిన, కార్యాలయానికి సంబంధించిన వాడకానికి సంబంధించినటువంటి ఎంత మొత్తం అవుతుందో ఆ మొత్తము రీచార్జ్ చేసుకున్న తర్వాతనే ఆ మీటరు వినియోగంలో ఉంటుంది లేకుంటే విద్యుత్ సర్ఫర నిలిచిపోతుందనీ, తిరిగి రీఛార్జ్ చేసిన వెంటనే మాత్రమే తిరిగి పనిచేస్తాయని తెలియ వచ్చింది. ఇది ప్రజలకు అవగాహన కలిగించి మరింత చైతన్యవంతం చేస్తే మంచిదని మండల ప్రజలు తెలియజేస్తున్నారు.

# వసుంధరదేవికి అభినందనలు



**చిలమత్తూరు రూరల్, సూర్య వాస్తవం:** చిలమత్తూరు గ్రామంలో జరిగిన వివిధ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపిన లేపాక్షి టిడిపినాయకులు, ఈ సందర్భంగా లేపాక్షి మండల్ టిడిపి కన్వీనర్ ఈ జయప్ప,మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, టిడిపి సీనియర్ నాయకుడు. ఆర్ సూర్య ప్రకాష్ చిలమత్తూరులో వసుంధర దేవుని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలుఅందించి అభినందించారు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక శ్రద్ధ కనబరిచి హెరిటేజ్ కంపెనీ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే కంప్యూటర్లు , జిరాక్స్ మిషన్, ఫ్యాన్లు అందించడం చాలా సంతోషమని టిడిపి నాయకులు పేర్కొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశం

## - ఎంపీడీఓ గంగావతి



**నార్పల సూర్య వాస్తవం:** ఈ నెల 24 న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్. గంగావతి తెలిపారు. మండల కేంద్రమైన నార్పల లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 24 గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. గత సర్వసభ్య సమావేశంలో సభ్యులు అడిగిన పలు సమస్యల పట్ల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు. తప్పనిసరిగా సంబంధించిన శాఖల ఉన్నతాధికారులు హాజరు కావాలన్నారు. కిందిస్థాయి సిబ్బందిని పంపించరాదన్నారు. అంతేకాకుండా ఆయా గ్రామాలకు సంబంధించిన గ్రామ అభివృద్ధికి సమాచారంతో అధికారులు హాజరు కావాలన్నారు. ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు హాజరవుతారన్నారు.

# శ్రీ కొల్లారమ్మ దేవస్థానం నిర్మాణానికి విరాళం



**గుమ్మగట్ట, సూర్య వాస్తవం:** గుమ్మగట్ట మండల పరిధిలోని బెలోడు గ్రామము నందు నిర్మిస్తున్న శ్రీ కొల్లారమ్మ అమ్మవారి దేవస్థానం నిర్మాణం కొరకు గౌరవనీయులు రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తన వంతు విరాళంగా 1, 40,000/- రూపాయిలు నియోజకవర్గం సమన్వయకర్త ఆదేశాల మేరకు తనయుడు మెట్టు విశ్వనాథ రెడ్డి గ్రామ పెద్దలకు విరాళంగా అందజేశారు. మండల పరిధిలోని విగ్రహాలకు,దేవాలయాల కొరకు సహాయ సహకారాలు అందిస్తూ నిత్యం ప్రజా సేవలో భాగస్వామ్య అవుతూ ప్రజల నుండి మన్నపాలు అందుకుంటున్న రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అమ్మవారి కృపకటాక్షాలు ఆశీర్వాదంతో మీరు మీ కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉండాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాంజినేయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )